


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 230 | మంగళవారం 25 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3


## అనుకున్న దానికంటే ముందే జమిలి ఎన్నికలు..





# పాప్‌కార్న్ నయా సీడ్

- ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం
- అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు
- ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల

నూజివీడు, ఛీఫ్ బ్యూరో నందిపత్రిక

వివరాలు2లో

**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు**






# 1107 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్

**కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు**

- ఖరగ్‌పూర్ నుంచి అమరావతి వరకు 1,107 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే కారిడార్
- పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా మీదుగా ఏపీకి హైవే
- ఏపీలో 457 కిలోమీటర్ల మేర ఉండనున్న రహదారి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి తూర్పు భారతదేశంతో రవాణా అనుసంధానాన్ని మరింత పటిష్ఠం చేసేలా పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి అమరావతి వరకు 1,107 కిలోమీటర్ల సుదీర్ఘ గ్రీన్‌ఫీల్డ్ హైవే కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం 2లో

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా

- పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి
- విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి
- ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య

2లో



## కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?.. జనసేన గూటికి సుస్మిత?

- జనసేనలో చేరనున్నట్టు కొండా సుస్మితపై ప్రచారం
- కాంగ్రెస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్న సుస్మిత
- పరకాల టిక్కెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ అని ప్రకటన
- తెలంగాణలో విస్తరణపై జనసేన దృష్టి.. చర్చలు నిజమేనా?
- ఇరువర్గాల నుంచి అధికారికంగా స్పష్టత లేని వైనం

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర ప్రచారం ఒకటి ఊపందుకుంది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత త్వరలో జనసేన పార్టీలో 2లో



## వెంటిలేటర్ పేలి ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

## ముగ్గురు నవజాత శిశువుల మృతి

మహారాష్ట్రలోని అమరావతిలో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. అమరావతి జిల్లా మహిళా ఆస్పత్రిలో మంటలు చెలరేగి ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందగా.. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.



2లో

## విద్యార్థినులతో జలకాలాట..

### ప్రిన్సిపాల్ పై వేటు

- రాజస్థాన్‌లో ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనా సస్పెన్షన్
- విద్యార్థినులతో కలిసి డ్యామ్‌లో జలకాలాటలు ఆడిన వైనం
- దుస్తులు లేకుండా నీటిలోకి దిగిన వీడియో సోషల్ మీడియాలో వైరల్
- ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించారని పేర్కొంటూ అధికారుల చర్యలు
- ప్రిన్సిపాల్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశం

2లో



విద్యార్థినులతో కలిసి నీళ్లలో అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్‌పై అధికారులు వేటు వేశారు. విద్యార్థినులతో ఆయన జలకాలాటలు ఆడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, విద్యాశాఖ అతడిని సస్పెండ్ చేసింది. ఈ ఘటన రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, అల్వార్ జిల్లాలోని ఒక ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాల ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనా, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థులను పిక్నిక్‌కు తీసుకెళ్లారు. వీరిలో 11, 12వ తరగతి చదువుతున్న బాలికలు కూడా ఉన్నారు.

# వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కామ్

2లో

### మద్యం పాలసీని మార్చి వేల కోట్ల రూపాయల దోపిడీ

### మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపణ

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. సుమారు రూ.3,500 కోట్ల లిక్కర్ స్కామ్ జరిగిందని ఆయన పేర్కొన్నారు. మద్యం పాలసీని మార్చి వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. మద్యం తయారీ, రవాణా, హోలోగ్రామ్‌ల వ్యవహారాల్లో అక్రమంగా డబ్బులు సంపాదించి, వాటిని రహస్య ప్రాంతాల్లో దాచుకున్నారని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతుంటే.. రాజకీయ కక్ష సాధింపుగా చిత్రీకరిస్తూ ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు.ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన ఆర్థిక ప్రయోజనాల కోసమే మద్యం పాలసీని రూపొందించారని విమర్శించారు. చేసిన అవినీతి, అక్రమాల నుంచి తప్పించుకునేందుకు కులాలు, మతాలను అడ్డుపెట్టుకుంటున్నారని



## మాజీమంత్రి కారుమూరి అరెస్ట్

ఎపి లిక్కర్ కేసులో అదుపులోకి తీసుకున్న ఇడి
కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలింపు



2లో

## పుష్కర భక్తుల కోసం భారీగా వైద్య సేవలు

మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



2లో

## సింగరేణిని కాపాడుకుంటూ.. లాభాల బాటలో నడిపిస్తాం

ఎన్‌టీపీసీ స్థాయిలో సింగరేణిని నిలబెట్టడమే
ప్రభుత్వ ధ్యేయం - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## రాజకీయ సన్యాసం ప్రసక్తే లేదు: మమతా బెనర్జీ

- బీజేపీని కనుమరుగు చేసే వరకు విశ్రమించనని శపథం
- జనగణన పేరుతో ఎన్‌ఆర్‌సీ అమలుకు కుట్ర అని ఆరోపణ
- అన్నపూర్ణ భండార్ పథకంపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్
- ఓటర్ల తొలగింపుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని వెల్లడి

2లో



తాను రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీని అధికార పీఠం నుంచి దించే వరకు తన పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు. సోమవారం ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# పాప్‌కార్న్ నయాసీడ్

మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్ కార్న్‌కా నాన్ జీఎంఓ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్‌కా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యుమార్పిడి కాని ఎక్స్ పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ..." రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్ధిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే ఆవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రొడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20-30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్ధిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించు కుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్ గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. రూ.35 వేల కోట్లతో 36 సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్టు ను ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. ఎల్ నినో వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది. పప్పు ధాన్యాల లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు చేపట్టాం. రైతులు కూడా సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తున్నాను. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా చర్యలు చేపడతాం. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన. గోదావరి- కృష్ణా, తుంగభద్ర, పెన్నా- కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కష్టకాలంలో అన్ని ప్రాంతాల్లో ఆయకట్టు స్థిరీకరణ, తాగునీరు అందించే అవకాశం ఉంటుంది. గంగా, మహానది, గోదావరి నదుల్ని కూడా అనుసంధానించుకుంటే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోగలం. అప్పుడు దేశానికి తిరుగులేదు. నీటి భద్రత సాధిస్తే దేశ అభివృద్ధి అన్ స్టాపబుల్." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నారాలోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్ధసారధి తదితరులు హాజరయ్యారు.

## మాజీమంత్రి కారుమూరి అరెస్ట్

ఏపీ లిక్కర్ రవాణా స్కాం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు నాంపల్లి ఈడీ కోర్టు రిమాండ్ విధించింది. ఆదివారం కారుమూరిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన్ను నాంపల్లి ఈడీ కోర్టులో హాజరుపరచగా.. కేసుకు సంబంధించి ఈడీ అధికారులు తమ వాదనలు వినిపించారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలను కోర్టుకు వివరించిన ఈడీ.. కారుమూరి నాగేశ్వరరావు పాత్రపై మరింత విచారణ అవసరమని పేర్కొన్నట్లు సమాచారం. ఈడీ వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. కారుమూరికి సెప్టెంబర్ 7 వరకూ రిమాండ్ విధించింది. కోర్టు రిమాండ్ ఆదేశాల అనంతరం కారుమూరి నాగేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఏపీ లిక్కర్ రవాణా స్కాం కేసులో ఇప్పటికే దర్యాప్తు కొనసాగిస్తున్న ఈడీ.. ఆర్థిక లావాదేవీలు, అక్రమ రవాణాకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో కారుమూరి అరెస్టు కావడం రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉండనున్నారు. సెప్టెంబర్ 7 వరకూ రిమాండ్ విధించిన నేపథ్యంలో.. ఈ వ్యవహారంలో తదుపరి దర్యాప్తు, ఈడీ తీసుకునే చర్యలపై ఉత్కంఠ నెలకొంది.

## పుష్కర భక్తుల కోసం భారీగా వైద్య సేవలు

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. రాష్ట్రంలోని గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోని పుష్కర ఘాట్లకు భక్తులు పోటెత్తనున్నారు. దీంతో వారికి భారీ స్థాయిలో వైద్య సేవల అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లపై సోమవారం రాజధాని అమరావతిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మొత్తం 525 పుష్కర ఘాట్లలో 1,110 వైద్య శిబిరాలతోపాటు 30 ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం 30,000 మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించనున్నారు. అదే విధంగా అంబులెన్స్‌ల కోసం ప్రత్యేక గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తారు. 2027, ఏప్రిల్ 30 నాటికి ఈ నిర్మాణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంగా మంత్రి నిర్దేశిరచారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

## సింగరేణిని కాపాడుకుంటూ..
## లాభాల బాటలో నడిపిస్తాం

తెలంగాణ రాష్ట్రానికి ఆత్మ లాంటి అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు కూడా లాభదాయక సంస్థగా అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం దిశా నిర్దేశర చేస్తూ కంపెనీ మనుగడకు కీలకమైన బొగ్గు బ్లాక్‌లు సాధించడంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిథ్య, అధికార సంఘాల నాయకులు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌లను తీసుకోకపోవడం, ఉన్న గనులను మూసివేయడం వల్ల సింగరేణికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఐదారు సంవత్సరాల్లో సంస్థ మూతపడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు గట్టి పట్టుదలతో నైని కోల్ బ్లాక్‌ను సాధించామని చెప్పారు. 2013లో యూపీఏ ప్రభుత్వం సింగరేణికి రీ-అసైన్ చేసిన తాడిచర్ల-2 కోల్ బ్లాక్ విషయాన్ని కేంద్రంతో మాట్లాడి మైనింగ్ లీజు దక్కించుకోవడంలో ప్రభుత్వం సఫలమైందని తెలిపారు. అంతేకాకుండా జెన్కోను ఒప్పించి, సింగరేణికి వేలంలో మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ -2 దక్కేలా కృషి చేశామన్నారు. ఒడిశాలోని 'నైనీ' బ్లాక్ సమస్యల పరిష్కారానికి స్వయంగా వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి మార్గం సుగమం చేశామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సోలార్, విండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తుండటంతో భవిష్యత్తులో థర్మల్ పవర్ డిమాండ్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. కేవలం బొగ్గుపైనే ఆధారపడితే సింగరేణి కూడా ఒకప్పటి ః÷ూఔఒ లా వెనుకబడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రా÷ట్, లిథియం, కోబాల్ట్ వంటి 'క్రిటికల్ మినరల్స్' (కీలక ఖనిజాలు) మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్‌స్టలెంట్లను నియమించామని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇప్పటికే కర్ణాటకలోని ఒక గోల్డ్ మైన్ వేలంలో పాల్గొని సాధించామని, ఆ గని ద్వారా భవిష్యత్ లో అక్కడ మైనింగ్ చేస్తే సింగరేణికి నిరంతరం రాయల్టీ లేదా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో 43,000 నుండి 45,000 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 30,000 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా సరే మైనింగ్ బ్లాక్‌లను దక్కించుకునేలా ముందుకు వెళ్లాలన్నారు. 100 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ సమష్టిగా పనిచేసి కంపెనీని ఉన్నతస్థాయిలో నిలపడానికి సహకరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్థవంతమైన, డైనమిక్ నాయకత్వంలో సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం, వ్యాపార విస్తరణ మరియు నూతన ప్రాజెక్టులతో శరవేగంగా ముందుకు సాగుతోందని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కొనియాడారు.

## రాజకీయ సన్యాసం ప్రసక్తే లేదు: మమతా బెనర్జీ

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన నాలుగు నెలల్లోనే బీజేపీ అసలు స్వరూపం ప్రజలకు అర్థమైందని ఆమె పేర్కొన్నారు. ఎన్ఆర్‌సీ అమలు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం జనగణనను ఒక సాకుగా వాడుకుంటోందని ఆరోపించారు. జనగణన దరఖాస్తులపై సంతకాలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'అన్నపూర్ణ భండార్' పథకం కింద ఆర్థిక సాయం అందడంలో జాప్యం జరుగుతోందని, అనర్హత సాకుతో లబ్ధిదారుల సంఖ్యను కుదించడం ఎన్నికల వాగ్దానాలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు. ఇటీవల జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ, వామపక్ష విద్యార్థి సంఘాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల వెనుక బీజేపీ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. క్యాంపస్‌లలో హింసను ప్రేరేపిస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని, వారి పేర్లను తిరిగి చేర్చేందుకు అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

## వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలి
### బి.గిడ్డయ్య... సిపిఐ జిల్లా కార్యదర్శి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ఎటువంటి నీటి వనరులు లేని ఆస్పరి మండలాన్ని వేదవతి ప్రాజెక్ట్ పరిధిలోకి చేర్చాలని, మండలాన్ని ఎడారి కాకుండా కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోని మండల కేంద్రమైన ఆస్పరి గ్రామానికి 14 కిలోమీటర్ల దూరంలో హంద్రీనీవా ప్రధాన కాలువ ప్రవహిస్తున్నప్పటికీ మండలానికి తాగునీరు అందించుటకు కేటాయింపులు చేయకపోవడం బాధాకరమన్నారు,ఆస్పరి మండలానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నానాతహళ్లి వాటర్ స్కీం ద్వారా నెలకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారని, దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేస్తే మొలగవల్లి గ్రామం దగ్గర ఏర్పాటు చేసే రిజర్వాయర్ ద్వారా మండలానికి సాగునీరు, తాగునీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అయితే పాలకులు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చకపోవడం మండల ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం, సాగునటి ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో చర్చించి ఆస్పరి మండలాన్ని వేదవతి ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాకుండా ఆస్పరి మండలాన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి సిపిఐగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఏ.పీ. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప,నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, రైతు సంఘం నాయకులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించండి సిపిఐ
### నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో (కేసు కెనాల్ వెంబడి) శివాలయం దగ్గర నుండి జోలపురం వెళ్లే ప్రాంతంలో గణేష్ నగర్ 2 కాలనీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు నగర సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది 19 వ వార్డు పరిధిలోని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కాలనీ నందు దాదాపు 70 కుటుంబాల వారికి 15 రోజుల నుండి మంచినీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కి ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు 19వ వార్డు ఇంచార్జ్ యూ భద్రకుమార్ వివరిస్తూ గత అనేక సంవత్సరాలుగా 19 వార్డు పరిధిలో గణేష్ నగర్ 2 నందు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్య పరిష్కారానికి రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని సిపిఐ పార్టీగా అనేక దఫాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ పాలకులు గానీ సంబంధిత అధికారులు గానీ స్పందించకపోవడం వల్ల నగర ప్రజలు మంచి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని వారన్నారు మున్సిపల్ అధికారులు పన్నులు వేయటం లో ఉన్న శ్రద్ధ పనులు చేయడంలో లేదని విమర్శించారు వార్డు ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం పడిగాపులు కాస్తున్నారని మరికొందరు తమ పనులను సైతం మానుకుంటున్నారనివారు తెలిపారు ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించాలని మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులకు దాహార్తిని తీర్చాలని వారి డిమాండ్ చేశారు డిప్యూటీ కమిషనర్ హామీ 19వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్య తక్షణం పరిష్కారం చేస్తామని భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు వినతి పత్రం ఇచ్చిన వారిలో స్థానిక వార్డు ప్రజలు రామచంద్ర శ్రీనివాసులు రమేష్ నాగరాజు మద్దిలేటి తదితరులు ఉన్నారు.



## 1107 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్

తెలిపింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ఆమోదం లభించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు ఏపీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 1,107 కిలోమీటర్ల పొడవైన ఈ నాలుగు లేన్ల కారిడార్ పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల మీదుగా సాగి ఏపీలోకి ప్రవేశిస్తుంది. మన రాష్ట్రంలో దాదాపు 457 కిలోమీటర్ల మేర అమరావతికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే తూర్పు భారతదేశం - ఆంధ్రప్రదేశ్ మధ్య అధిక వేగంతో ప్రయాణికుల, సరుకుల రవాణా వేగవంతం కానుంది. దీనివల్ల రవాణా వ్యయం గణనీయంగా తగ్గి ఏపీలోని రైతులు, పరిశ్రమలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. వ్యాపార, వ్యవసాయ రంగాలతో పాటు పారిశ్రామికాభివృద్ధి, కొత్త ఉపాధి అవకాశాలకు ఈ కారిడార్ ఊతమిస్తుందని భావిస్తున్నారు.

## శ్రావణమాసం మూడో శుక్రవారం
## కొత్త పార్టీని ప్రకటిస్తా

తాను కొత్త పార్టీని ప్రారంభించపోతున్నట్టు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విషయానికి సంబంధించి ఆయన ఈరోజు మరింత క్లారిటీ ఇచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు తన నూతన రాజకీయ పార్టీకి సంబంధించిన పేరు, జెండా, విధివిధానాలు మరియు పూర్తి ప్రణాళికను విజయవాడ వేదికగా అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు, ప్రజల తరఫున గొంతుక వినిపించేందుకు చట్టసభల్లో ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని విజయసాయి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఏకైక ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సమస్యలను నేరుగా సభల వరకు తీసుకెళ్లేందుకు ఒక బలమైన స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

## కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?..
## జనసేన గూటికి సుస్మిత?

చేరబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత వివాదాల నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారని, జనసేన నేతలతో చర్చలు కూడా జరుగుతున్నాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇటీవల కాలంలో కొండా ఫ్యామిలీకి, కాంగ్రెస్ అధిష్ఠానానికి మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పరకాల అసెంబ్లీ టికెట్‌ను ఆశిస్తున్న సుస్మిత, తనకు అవకాశం ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. దీనిపై ఆమె పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి తరుణంలోనే సుస్మిత జనసేన వైపు చూస్తున్నారని, ఆ పార్టీ నేతలతో మంతనాలు జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో పార్టీని విస్తరించే పనిలో ఉన్న జనసేన, ఆమె చేరికకు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా వైద్యారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఆ పార్టీ విస్తరణ వ్యూహాలకు బలం చేకూరుస్తోంది. అయితే, ఈ ప్రచారంపై కొండా సుస్మిత వైపు నుంచి గానీ, జనసేన పార్టీ నుంచి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాంగ్రెస్‌లో అంతర్గత వివాదం ముదురుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఈ ప్రచారం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని రేపుతోంది.

## వెంటిలేటర్ పేలి
## ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

ఆస్పత్రి మూడో అంతస్తులోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో 39 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. అయితే, తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో వెంటిలేటర్ ఒక్కసారిగా పేలడంతో మంటలు చెలరేగాయి. నిమిషాల్లో ఎల్ఎన్సీయూ మొత్తం వ్యాపించాయి. దీంతో పొగ పీల్చడం, తీవ్రమైన కాలిన గాయాలు కారణంగా ముగ్గురు శిశువులు ప్రాణాలు కోల్పోయారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే వైద్యులు, నర్సులు, ఇతర ఆస్పత్రి సిబ్బంది వార్డుకు చేరుకుని చిన్నారులను కాపాడారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురు నవజాత శిశువులను చికిత్స నిమిత్తం సమీపంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది.

## విద్యార్థినులతో జలకాలాట..

పాఠశాలకు సమీపంలోని ఓ డ్యామ్ వద్దకు వెళ్లిన వీరంతా నీటిలో ఆడుకున్నారు.

ఈ క్రమంలో ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనా కూడా విద్యార్థులతో కలిసి నీళ్లలోకి దిగారు. అయితే, విద్యార్థినుల ముందే దుస్తులు లేకుండా నీటిలో ఈదినట్టుగా ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాపించింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి విద్యార్థినుల పట్ల ప్రిన్సిపాల్ ప్రవర్తించిన తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియో ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రవర్తనా నియమావళిని మీనా ఉల్లంఘించారని నిర్ధారించారు. ఈ మేరకు బికనీర్ సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ శనివారం అతడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనాపై శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశించింది. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

## వైసీపీ హయాంలో
## రూ.3,500 కోట్ల
## లిక్కర్ స్కామ్

పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్ కసిరెడ్డి వంటి సలహాదారుల సహకారంతో ఈ విధానాన్ని రూపొందించారని ఆయన ఆరోపించారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను మద్యం వ్యవహారంలో పావులుగా ఉపయోగించుకుని, చివరకు వారినే బాధ్యులను చేశారని వ్యాఖ్యానించారు.మద్యం వ్యాపారం ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును విదేశాల్లో మైనింగ్, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాల్లోకి మళ్లించారని పార్థసారథి ఆరోపించారు. తమపై కేసులు నమోదైతే కోర్టులపై నమ్మకం లేదంటూ, రాజకీయ కక్ష సాధింపుగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం బ్రాండ్లను రాష్ట్రంలోకి తీసుకువచ్చి ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించారని మంత్రి ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో కారుమూరి నాగేశ్వరరావు కూడా ఇరుక్కున్నారని ఆయన పేర్కొన్నారు. మద్యం రవాణా ఛార్జీల విషయంలోనూ అక్రమాలు జరిగాయని పార్థసారథి ఆరోపించారు. గతంలో రూ.13గా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీని ప్రభుత్వ మద్దతుతో రూ.35కు పెంచుకుని సుమారు రూ.400 కోట్ల మేర అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. మద్యం వ్యాపారం, రవాణా కాంట్రాక్టులకు సంబంధించిన విషయాలను కారుమూరి కుటుంబ సభ్యులే అంగీకరించారని మంత్రి పేర్కొన్నారు. మద్యం ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును కుటుంబ సభ్యులు, సంస్థలతో పాటు మహిళల బ్యాంకు ఖాతాల్లోకి కూడా మళ్లించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో స్పష్టమైన ఆధారాలు ఉండటం వల్లే సుప్రీంకోర్టు, హైకోర్టులు కూడా కారుమూరి కుటుంబానికి బెయిల్ ఇవ్వలేదని పార్థసారథి పేర్కొన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రానికి నష్టం కలిగించిన వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు ప్రాధాన్యం, గౌరవం ఉంటాయని పార్థసారథి అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో మద్యం బ్రాండ్ల వ్యవహారంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని మంత్రి పార్థసారథి కోరారు.

నంది పత్రిక
మంగళవారం 25 - 08 -2026

# ప్రజా ఆస్తులపై రాజకీయ కబ్జా ఆపాలి..

## ప్రజా ఆహార భద్రతకు విఘాతం కలిగించవద్దు!





### అర్ ఏ.ఆర్ .ఎస్ .ను కాపాడాలి..
### తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే తరలించాలి
### నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన 2 ఎకరాల భూమిని రద్దు చేయాలి
### అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 24 ( నంది పత్రిక )** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నంద్యాల జిల్లా కలెక్టర్ కు పిటిషన్లు ఇచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే తరలించి, పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వ్యవసాయ పరిశోధనకు వినియోగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అర్.ఏ.అర్.ఎస్ నుంచి తక్షణమే కలెక్టర్ కార్యాలయాన్ని తరలించాలనీ, నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన రెండు ఎకరాల భూ కేటాయింపును రద్దు చేయాలని కోరుతూ రెండు వేర్వేరు పిటిషన్లను సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేదిక నాయకులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు అందచేసారు.

**అనంతరం ఐక్యవేదిక నాయకులు మీడియాతో మాట్లాడుతూ..** 125 ఏళ్ల వ్యవసాయ పరిశోధనా వారసత్వానికి అర్.ఏ.అర్.ఎస్. ప్రతీక అని, కరువు ప్రాంత రైతులకు ఉపయోగపడే వంగడాలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషించిందని నాయకులు తెలిపారు. ఐదేళ్లుగా కలెక్టరేట్ కొనసాగడం వల్ల పరిశోధనా వాతావరణం దెబ్బతింటోందని తదితర నిధులతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలలు, పరిశోధనా మౌలిక వసతులను తిరిగి పూర్తిస్థాయిలో వ్యవసాయ పరిశోధనకే వినియోగించాలని కోరారు. అదేవిధంగా, నూనెపల్లె మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన 2 ఎకరాల భూమిని రాజకీయ పార్టీ కార్యాలయానికి కేటాయించడం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని తిరిగి మార్కెట్ యార్డు పరిధిలోకి తీసుకువచ్చి గోదాములు, కోల్డ్ స్టోరేజ్, ఈ-ట్రేడింగ్, ఇతర రైతు వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఒకవైపు శాశ్వత కలెక్టరేట్ నిర్మాణానికి భూమి అందుబాటులో లేదని ప్రభుత్వం చెబుతూ, మరోవైపు రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన మార్కెట్ యార్డు భూమిని రాజకీయ పార్టీకి కేటాయించడం విధానపరమైన విరుద్ధత కాదా? అని అఖిలపక్ష ఐక్యవేదిక ప్రశ్నించింది. గతంలో ఇదే మార్కెట్ యార్డు భూమి రైతుల ప్రయోజనాలకు అత్యంత కీలకమని అధికారులు న్యాయస్థానంలో పేర్కొన్న విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు అదే భూమిని రాజకీయ పార్టీకి కేటాయించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. "ప్రజా ఆస్తులు ఏ రాజకీయ పార్టీ ఆస్తులు కావు.. అవి ప్రజల ఆస్తులు. వ్యవసాయ పరిశోధనను రక్షించడం, రైతుల భవిష్యత్తును కాపాడటం, భావితరాల ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని నాయకులు పేర్కొన్నారు.

**అఖిలపక్ష ఐక్యవేదిక ప్రధాన డిమాండ్లు**

– అర్.ఏ.అర్.ఎస్. ప్రాంగణంలోని తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలి.

– అర్.ఏ.అర్.ఎస్ .లోని ప్రయోగశాలలు, పరిశోధనా మౌలిక వసతులను పూర్తిగా వ్యవసాయ పరిశోధనకే వినియోగించాలి. – నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన 2 ఎకరాల భూమి కేటాయింపును తక్షణమే రద్దు చేయాలి. – సదరు భూమిని తిరిగి మార్కెట్ యార్డు పరిధిలోకి తీసుకువచ్చి గోదాములు, కోల్డ్ స్టోరేజ్, ఈ-ట్రేడింగ్ వంటి రైతు వసతులు ఏర్పాటు చేయాలి.– ఆ స్థలంలో జరుగుతున్న రాజకీయ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి. జిల్లా కలెక్టర్ ఈ రెండు అంశాలపై తక్షణమే స్పందించి, న్యాయం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంను రక్షించండి..రైతన్న భవిష్యత్తును కాపాడండి.. ప్రజా ఆస్తులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత ఈ నినాదంతో పట్టణంలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ప్రభుత్వం ఈ అంశాలపై సానుకూలంగా స్పందించకపోతే వాడవాడలా ఈ అంశాలను ప్రజల దగ్గరకు తీసుకెళ్ళి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, న్యాయవాది శంకరయ్య, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి,ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎస్.డి. ఐ.పి.నాయకులు మజీద్, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, సి.పి.ఎం. నరశింహులు, ముస్లిం ఐక్యవేదిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ పెద్ద మున్నా, సి.పి. ఐ సోమన్న, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు కు నిరసనగా బి కే యం యు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా






### దుష్ట చతుష్ట పరిపాలనను అంతమొందించడానికి సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ జయప్రదం చేయండి..
### వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ పిలుపు...

**బద్వేల్ ఆగస్టు 24నంది పత్రిక** :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పేదల వ్యతిరేక విధానాలపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(దీఖవీఖ ) రాష్ట్ర సమితి తలపెట్టిన మండల కేంద్రాల వద్ద ధర్నాలు నిరసనలలో భాగంగా సోమవారం గోపవరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడుతూ..... పేదల వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాలు ప్రధానంగా ఆత్మ గౌరవం సామాజిక న్యాయం గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అందుకే ఈనెల 6 నుంచి 15 వరకు గ్రామీణ ప్రాంతాలలో పాదయాత్రలు ప్రచార ఆందోళనలు నిర్వహించామని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో విద్య వైద్యం సంక్షేమం మౌలిక సౌకర్యాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎన్నో దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొత్త బిల్లుల పేరుతో పేదలను నిరాశ్రయులుగా చేయడం ఎంతవరకు సమంజసం అని తక్షణమే విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు పీఎం ఏవై పథకం కింద గృహాలకు రుణాలు మంజూరు చేయడంలో అరాకొరగా సాగిస్తున్నారని దళిత గిరిజన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని మొత్తం వ్యవస్థలన్నిటిని నాశనం చేసి ఈ దేశ కార్పొరేట్లకు సాగిలపడి పరిపాలన సాగిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిస్సిగ్గుగా మద్దతు ఇవ్వడం చూస్తుంటే రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్య శక్తి ఏమిటా అని బాధేస్తుందని రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని కూటమి ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు సూపర్ శిక్ష పథకాలు పూర్తిస్థాయిలో ఎక్కడ అమలు అయ్యాయని రాష్ట్రంలో కేవలం ఒక ఉచిత బస్సు పథకం మాత్రమే విజయవంతంగా నడుస్తున్న తప్ప ఏ ఒక్కటి కూడా చెప్పిన మాట చెప్పినట్లు జరగడం లేదని ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు ఎవరికి సరిపోవని ప్రతి పేద దళితులకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి మంజూరు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు ఆ భూములపై అధికార పార్టీ రాబందులు ఇస్తారాజ్యంగా అడ్డగోలుగా కాజేయాలని చూస్తున్నారని కనీసం అసైన్మెంట్ కమిటీ సమావేశం కూడా నిర్వహించలేని పరిస్థితుల్లో నేడు కూటమి ప్రభుత్వం ఉందా! అని ఆయన ప్రశ్నించారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో బాధలావ్ జరూరి హై ( మార్పు కావాలి – మార్పు రావాలి ) అనే నినాదంతో సెప్టెంబర్ ఒకటో తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పివి రమణ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు మండల నాయకులు వెంకటయ్య, బాలఓబులేసు లక్ష్మమ్మ సుబ్బరాయుడు శివ శీను వెంగయ్య తదితరులు పాల్గొన్నారు

# దేశ సైనికులనురైతులను గౌరవించాలి

### గురుకుల ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి

**పటాన్ చెరు, ఆగస్టు 24** పటాన్ చెరు మండలంలోని చిన్న కంచర్ల గ్రామంలో బీసీ గురుకుల, మహాత్మా జ్యోతిబాపూలే, గురుకుల పాఠశాల, విద్యార్థులు తెలుగు జట్టు కృత్యంలో భాగంగా విద్యార్థులు రైతుల,సైనికుల వారి శ్రమను,గొప్పతనాన్ని గురించి వేషధారణలతో,కళారూపంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గురుకుల ప్రిన్సిపాల్ బోళ్ళ స్రవంతి, ఏటీపీ రేఖ లక్ష్మి,అనిల్ కుమార్, రాజస్వామి,పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ.. దేశానికి వెన్నుముక రైతు. దేశాన్ని కంటికి రెప్పలా కాపాడే వారు సైనికులు, వారిద్దరూ లేకపోతే దేశ ప్రజలకు తిండి, దేశానికి రక్షణా ఉండదు. దేశంకోసం వాళ్ళిద్దరూ పడే శ్రమను వర్ణించడానికి ఎన్ని మాటలు అయినా సరిపోవు. అందుకే లాల్ బహదూర్ శాస్త్రి "జై జవాన్ –జై కిసాన్ " అన్నారు. అని వారి యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, దేవులపల్లి రమేశ్,విజయ్ కుమార్, నాగరాజు, నగేష్, రాజేందర్, విద్యార్థులు ఉదయ్, పవన్, హర్షవర్ధన్, సాత్విక్, హర్షిత్, ఆదిత్య, ప్రణీత్ కుమార్, స్వితన్, క్రాంతి కిరణ్ జగదీశ్, నవతెజ్,తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయి.



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 24 ( నంది పత్రిక )** క్రీడలు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయని శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మెన్ సుధాకర్ పేర్కొన్నారు. నంద్యాల క్రాంతి నగర్ శ్రీ శాంతినికేతన్ సి బి ఎస్ ఈ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ,ఈనెల 22వ తేదీన నంద్యాల ఎన్జీవోస్ కాలనీ లో నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ వారు నిర్వహించిన "జిల్లా ఫస్ట్ ర్యాంకింగ్ టోర్నమెంట్" నందు అత్యంత నైపుణ్యంతో రాణించి బహుమతులను కైవసం చేసుకున్నారు అండర్– 14విభాగంలో జేసీ సంతోష్ మొదటి స్థానం, సిపవన్ ద్వితీయ స్థానం, బి వరుణ్ తృతీయ స్థానం, కే యజ్ఞచరణ్ చతుర్ధ స్థానం కైవసం చేసుకోగా; అండర్ -16 విభాగంలో వి చైతన్య సింహ ద్వితీయ స్థానం; అలాగే అండర్ - 12 విభాగంలో జే అభిరామ్ పంచమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా నైపుణ్యం కనపరిచి పోటీల్లో చక్కగా రాణించిన విద్యార్థులకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధా కర్ అభినందన సభ ఏర్పాటు చేసి అభినందించారు కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వారి యొక్క మానసిక పరిణతిని పెంచుతాయన్నారు తమ విద్యార్థులు మరి ఎన్నో క్రీడల్లో చక్కగా రాణించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు విజయం సాధించిన తమ విద్యార్థులు వచ్చే నెల 12 వ తారీఖున నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అక్కడ కూడా చక్కగా రాణించి తమ పాఠశాల పేరు దశ దిశలకు వ్యాపింప చేయాలని కోరుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు చక్కటి శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు కార్యక్రమములో విద్యార్థులు, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయకపోతే ఆందోళన తప్పదు..



**నంది ప్రతినిధి, ఆగస్టు 24, కడప జిల్లా.** గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి హెచ్చరిక శ్రీశైలం ఎగువ ప్రాంతాల వారి నుండి భారీ ఎత్తున వరద జలాలు లక్షణాలు క్యూసెక్కులలో చేరినప్పటికీ, శ్రీశైలం పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలకు గాను, 175 టీఎంసీలు, 885 అడుగులకు గాను 874 అడుగుల ఎత్తు వరకు వచ్చినప్పటికీ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి పూర్తి సామర్థ్యం నీటికి రాయలసీమకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే ఆందోళన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమలో తగినంత వర్షపాతం నమోదు కాక సాధారణ సాగుకు నోచుకోలేదన్నారు. వాతావరణం వేసవి తలదన్ని విధంగా ఎండలు ఉన్నాయని భూగర్భ జలాల గణనీయంగా పడిపోతున్నాయని పశుగ్రాసం లేక పశువులు కబేలాలకు తరలిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు అసెంబ్లీ ఇటు శాసనమండలంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఈ ప్రాంతం తాగునీటి అవసరాలను కూడా ప్రస్తావన చేయలేని స్థితిలో ఉన్నారని, వీరికి ఇసుక, మట్టి, ముందు వాటి మీద వచ్చే ఆదాయం తప్ప వీరికి ప్రజా ప్రజలు ప్రజా సమస్యలు పట్టడం లేదని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై స్పందించకపోతే ఎన్న గట్టే స్థితిలో తీసుకురావతని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీబాదుల, వెంకట శివ పాల్గొన్నారు.

## కటకటాల పాలైన కాపర్ వైర్ దొంగ

### 20వేల నగదు,మోటార్ సైకిల్ స్వాధీనం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 24:** గత రెండు నెలలుగా రైతులు విద్యుత్ మోటార్లకు వేసుకున్న కాపరు వైర్లను అపహరించి అమ్మి సొమ్ము చేసుకుంటున్న కాపర్ దొంగ ఎట్టకేలకు పోలీసుల చేత చిక్కి కటకటాల పాలయ్యాడు. బండి ఆత్మకూరు మండలంలో బండి ఆత్మకూరు సంత జటూరు పరమటూరు గ్రామాల సరిహద్దులలో రైతులు తమ పొలాలను నీటితో తడుపుకునేందుకు కాలువల వెంట విద్యుత్ మోటార్లు వేసుకొని నానా అవస్థలు పడ్డారు. రైతులు వేసుకున్న కాపరు వైర్ల విలువైనది కావడంతో దీని గుర్తించిన దొంగలు కొందరు తమ చేతికి పని చెప్పుకుంటూ వచ్చారు. అదును చూసి విడతలు విడతలుగా కాపరువైర్లను ఎత్తుకు వెళుతూ రైతులకు కంటిమీద కొనుక్కు లేకుండా చేశారు. కాపరు వైర్లను దొంగలు ఎత్తుకెళ్తున్నప్పటికీ రైతులు మౌనంగా రోదిస్తూ తిరిగి కాపరువైర్లను తెచ్చుకొని పొలాలకు నీళ్లు పారించుకుంటున్నారు. దాదాపు 200కు పైగా రైతులకు సంబంధించిన కాపర్ వైర్లు చోరీకి గురయ్యాయి. రైతుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు,ఈ విషయంపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఉంచారు. నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ సుస్మితా రంగనాథన్ ఆదేశాల మేరకు, నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి ఉత్తర్వుల మేరకు పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి రాత్రిపూట గస్తీ నిర్వహించారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్టు ఓ అనుమానితుడైన వ్యక్తిని, పోలీసులు గుర్తించి విచారించిన మేరకు కాపరు వైరు దొంగల బాగోతం అంతా బయటపడినట్లుగా తెలుస్తోంది. బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంటకు చెందిన ఆదెన్న, మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్, గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామానికి చెందిన సుంకన్న అను వ్యక్తులు బృందంగా ఏర్పడి కాపరువైర్లను దొంగతనాలు చేసి రైతులకు నష్టం కలిగించే పనులకు పూనుకున్నారు. ఈ కేసులో నిందితుడైన మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ ను అరెస్టు చేసి ఆతడి వద్ద 20 వేల రూపాయల నగదు తో పాటు ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా ముద్దాయిని రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ కేసులో మిగతా ఇద్దరు దొంగలు పరారీలో ఉన్నట్లుగా తెలుస్తోంది.కాపర్ వైర్ దొంగలను పట్టుకోవడంలో కృషిచేసిన ఎస్ఐ జగన్మోహన్, పోలీసులను నంద్యాల జిల్లా ఎస్పీ అభినందించారు.



# ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 . (నంది పత్రిక ): శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, ఐసీటీ అకాడమీ సహకారంతో "ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్" అంశంపై ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాన్ని 24-08-2026 నుండి 28-08-2026 వరకు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్మార్ట్ టెక్నాలజీ, అనుసంధానిత పరికరాలు, స్వయంచలనం వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి ప్రాయోగిక అనువర్తనాలపై శిక్షణ అందిస్తున్నారు. సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. వై. మల్లికార్జున రావు మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రపంచం వేగంగా స్మార్ట్ టెక్నాలజీ వైపు అడుగులు వేస్తోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కేవలం ఒక సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, భవిష్యత్ పరిశ్రమలు, స్మార్ట్ నగరాలు, స్మార్ట్ గృహాలు, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం మరియు తయారీ రంగాల్లో కీలక పాత్ర పోషించే సాంకేతిక విప్లవం. అందువల్ల అధ్యాపకులు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు ఇతర ఆధునిక సాంకేతిక అంశాలపై నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలి. అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే, విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు మరింత అవకాశం ఉంటుంది. ప్రతి అధ్యాపకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, వాటిని బోధన మరియు పరిశోధనలో అన్వయించాలని కోరుతున్నాను" అని అన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికత ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగంలో విస్తృత అవకాశాలను కల్పిస్తోందని, అధ్యాపకులు ఈ రంగంలో తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక అంశాలను మరింత సమర్థవంతంగా బోధించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఐసీటీ సమన్వయకర్త డా. పి. సురేంద్ర బాబు ప్రారంభించారు. అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు స్మార్ట్ టెక్నాలజీలను బోధన, పరిశోధన మరియు విద్యార్థుల ప్రాజెక్టుల్లో సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బి. అలేఖ్య హిమబిందు కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఐసీటీ అకాడమీ ప్రాంతీయ నిర్వాహకులు కె. ప్రవీణ్ కుమార్ సహకారం అందిస్తున్నారు. సయ్యద్ జీషాన్ అలీ వనరుల వ్యక్తిగా వ్యవహరిస్తూ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు స్మార్ట్ టెక్నాలజీకి సంబంధించిన వివిధ సాంకేతిక అంశాలపై అధ్యాపకులకు శిక్షణ అందిస్తు న్నారు. ఈ ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు, ఆధునిక స్మార్ట్ టెక్నాలజీలపై అవగాహన పెంచి, వాటిని బోధన, పరిశోధన మరియు విద్యార్థుల ప్రాజెక్టుల్లో సమర్థవంతంగా అన్వయించేందుకు ప్రోత్సహిస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# దళితులంటే పాలకులకు చిన్న చూపు




**-దళిత వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**-దళితులకు స్మశాన స్థలాలు కేటాయించాలి**

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 . (నంది పత్రిక ) :దళిత వాడల్లో సమస్యలు పరిష్కరించాలని, దళితులకు స్మశాన స్థలాలు లేని చోట స్మశాన స్థలాలు,కేటాయించాలని, ఆక్రమణకు గురైన స్మశాన స్థలాలను రక్షించాలని, దళిత వాడల్లో డ్రైనేజి కాల్వలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయడంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉన్న దళితులకు వారి ఆత్మ గౌరవం కోసం 3 ఎకరాలు భూమి కేటాయించాలని తదితర డిమాండ్ల తో సామాజిక శంఖారావం పేరుతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్),ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం,సీఐటీయూ,డి వై ఎఫ్ ఐ సంఘాల ఆధ్వర్యంలో లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా దళితులు భారీగా తరలి వచ్చారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించగా అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని నాయకులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు పుల్లా నరసింహ అధ్యక్షత వహించగా రిపబ్లికన్ వెల్ఫేర్ పార్టీ నాయకులు మేకల లింగమయ్య, ఎం ఆర్ పి ఎస్ నాయకులు.... లు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు సూర్యారావు మాట్లాడుతూ దళితుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్త శుద్ధి లేదన్నారు. దళితుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందన్నారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను పిలువలేదంటే ప్రధాని మోడీకి ఎస్సీ ఎస్టీల పట్ల ఉన్న ప్రేమ అర్థం అవుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు దాటుతున్న నేటికీ దళితులకు, వారి నివాశిత ప్రాంతాల్లో సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. కనీసం దళితులకు స్మశాన కు స్థలాలు లేకపోవడం విచారకరమన్నారు. జస్టిస్ పున్నయ్య కమిటీ సిపార్స్ చేసిన వాటిని రాష్టంలో కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఇంకా గ్రామాల్లో అంటరాని తనం కొనసాతుందంటే అది పాలకుల అసమర్థతకు నిదర్శనమన్నారు. తక్షణమే ప్రభుత్వం దేశంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ ల రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని కొంతమందిని ఉసి గోలిపి రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా ఆందోళనలను చేయిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎస్సీ, బీసీ మైనార్టీలు ఎదగకుండా చేయాలని బిజెపి యొక్క ఆలోచన అందుకే ఎస్సీలు ఉంటే అంటరాని వాళ్ళని భావించే దళితులు ప్రభుత్వ ఫలాలు అందక ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక శంఖారావం పేరు మీద ఈ కార్యక్రమం భారీగా విజయవంతం అయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఉన్న గ్రామాలు దళిత పెట ల్లో సర్వేలు చేశామని, అనేక ఇబ్బందులు దళితులు మాతో చెప్పారని వారు అన్నారు,, దళిత వాడలలో 30 రోజులైనా కూడా మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని వారు తెలిపారు,, మురికి కాలువల శుభ్రం లేక ఎస్సీ కాలనీలన్నీ డెంగ్యూ,టైఫాయిడ్ మలేరియా లాంటి జబ్బులతో అల్లాడుతున్నారని ఆవేదన చెందారు. దళితవాడలో తాగునీరు సరిగా లేక రోగాల బారిన పడుతున్నారని దళితులకు పుట్టినప్పుడు గౌరవం లేదు చనిపోయిన తర్వాత గౌరవంగా శవాన్ని స్మశానానికి తీసుకొని పోదామంటే స్మశానాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన శవాన్ని ఎక్కడో పొలాల గట్టున పూడ్చి పెట్టాల్సిన కర్మ 80 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో దాపురించిందన్నారు. సామూహిక మరుగుదొడ్లు లేక నా దళిత బిడ్డలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు నా దళిత బిడ్డల మానాలను కూడా కాపాడలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వాలు ఉన్నాయని వారు తెలిపారు, ఇవే కాక కేంద్రంలో బిజెపి పార్టీ వచ్చిన తర్వాత బిజెపి పార్టీ విధానాలను మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తుందని వారు అన్నారు, కూటమి ప్రభుత్వం కూడా రాష్ట్రంలో దళితులను పక్కన పెట్టిందని వారు తెలిపారు,దళితక్రిస్టియన్ల పైన దాడి జరుగుతుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకుందని వారు తెలిపారు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా తీసేయాలని నిర్ణయాన్ని గట్టిగా ముందుకు తీసుకుపోతుందని వారు తెలిపారు,దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా పోతే ఇంకా దళితులు బాధపడతారని వారు తెలిపారు,తక్షణమే ఎస్సీ హోదా దళితులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, నంద్యాల జిల్లాలో దళితులకు ప్రతి మండలానికి ఒక కమ్యూనిటీ హాలు నిర్మించాలని వారి డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళితవాడలోనే ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు పై సమస్యల కొరకు నిరంతరం పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు యేసు రత్నం గారు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ , రిపబ్లిక్ అండ్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగస్వామి గారు,వైయస్సార్ నగర్ ఫాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ , రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్,రామచంద్రుడు,సిఐటియు జిల్లా నాయకులు డి లక్ష్మణ్, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే ఎండి గౌస్,వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు, నంద్యాల మండల నాయకులు బాల వెంకట్, బండ ఆత్మకూరు కెవిపిఎస్ నాయకులు రత్నమయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎమ్మార్ నాయక్, పట్టణ కార్యదర్శి శివ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున దళితులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదు



## పిజిఆర్ఎస్ కు 335 ప్రజా దరఖాస్తులు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, ఆగస్టు, 24(నంది పత్రిక):- ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా స్వీకరించే ప్రజా అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పై నిర్వహించిన సమీక్షలో జిల్లాలో 4,543 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగా, 76 ఫిర్యాదులు రీ-ఓపెన్ కావడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లడం ద్వారా జిల్లా ర్యాంకింగ్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని, అధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. అదే విధంగా రీ-ఓపెన్ అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అందులో భాగంగా ఆత్మకూరు ఆర్ ది ఓ పరిధిలో 527, నంద్యాల ఆర్ డి ఓ పరిధిలో 591 రీ-ఓపెన్ అర్జీలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్లు ఫిర్యాదుదారులకు సమగ్రంగా, సరైన సమాధానాలు ఇవ్వకపోవడం వల్లే అర్జీలు తిరిగి రీ-ఓపెన్ అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారుడికి సరైన పరిష్కారం అందించడంతో పాటు సముచితమైన సమాధానం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.వచ్చే వారంలోగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పీజీఆర్ ఎస్ అర్జీలన్నింటినీ సమన్వయంతో పరిష్కరించి, రీ-ఓపెన్ అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 160 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 160 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 7, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 16, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 61, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 41, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 13, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 19గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) మిడ్తూరు మండలానికి చెందిన షేక్ ఫరీదా తను వైకల్యంతో బాధపడుతున్నానని తనకు సదరం సర్టిఫికేట్ మంజూరు చేయించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) గోస్పాడు మండలం, పసురపాడు గ్రామానికి చెందిన కొడతలపల్లె రాజారావు వృద్ధాప్య పింఛను మంజూరు చేయించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. 3) డోన్ మండలం, యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు ఎస్.నజీర్ బాషా ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఆర్థిక సహాయం రైతన్న మీ కోసం క్రింద జమ అయ్యే నగదు జమ కాలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.



# పేదలకు సామాజిక న్యాయం ఆత్మ గౌరవం కల్పించాలి.

**- అరులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**
**- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, బికెఎంయు ,సిపిఐ**



కొత్తపల్లి – నంది పత్రిక :పేదలకు సామాజిక న్యాయం,ఆత్మ గౌరవం కల్పించాలనీ ,అరులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, బికెఎంయు, సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకట శివుడు డిమాండ్ చేశారు సోమవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల డిప్యూటీ తాహసిల్దార్ అరుణ మరియు ఎంపీడీవో మేరీకి వినతి పత్రము అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం వలన వర్షబావ పరిస్థితిలో నుండి పేదలు వ్యవసాయ కూలీలకు పనులు లేనందున తక్షణమే ఉపాధి హామీ పనులు మొదలుపెట్టి వలసలు ఆపాలి తీవ్ర కరువు పరిస్థితులు నేపథ్యంలో ఆదుకోవడానికి వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి నెలకు పది వేల రూపాయలు ఇచ్చి కరువు పెన్షన్లతో పాటు అన్ని రకాల వస్తువులు ఉచితంగా అందించాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థి విద్యార్థులకు ఫీజులు రద్దుచేసి వారిని ఆదుకోవాలి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా పేదలకు గ్రామంలో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలన్నారు రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలి ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి 22 ఏ లో పెట్టిన పేదల భూములకు ఒరిజినల్ అడంగల్ 1బి లు వచ్చేలా చేసి అన్ని రకాల ప్రభుత్వ సహాయం అందించాలి. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సిపిఐ మండల కార్యదర్శి కేతం. వెంకట్ శివుడు యాదవ్, బి సురేష్, లింగమయ్య, వెంకట లింగం, గోవిందు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల డివైఎఫ్ఐ నూతన టౌన్ కమిటీ ఎన్నిక

**-డివైఎఫ్ఐ నంద్యాల టౌన్ నూతన అధ్యక్షుడు కార్యదర్శి గా దుర్గా, శివ**




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 . (నంది పత్రిక ):నంద్యాల డివైఎఫ్ఐ నూతన పట్టణ కార్యదర్శిగా శివ, నూతన పట్టణ అధ్యక్షుడిగా దుర్గ మరియు పట్టణ సహాయ కార్యదర్శులుగా హరీష్, సురేష్, బొగ్గు లైన్ సాయి, రూపేష్ లను నూతన ఉపాధ్యక్షులుగా మా భాష, చరణ్, నాగన్న, సాయి, టౌన్ కమిటీ సభ్యులుగా రాఘవ, వెంకటేశ్వర్లు, సాయి, తేజ, దుర్గ, ఇర్ఫాన్, రవి, అసిద్, వంశీ, శ్యామల, తిరుమల, షఫీ, చిరు, వీరన్న, మహారాజ్, తేజ, మొత్తం కమిటీ 25 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్. శివ తెలిపారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ దుర్గ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువతీ యువకులకు నిరుద్యోగులకు ఏవైతే ఇచ్చిన హామీలన్నిటిని నిర్వహించాలని అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు తూతూ మంత్రంగా జాబ్ కాలండరు వస్తున్నారు. బయట చూస్తే నిరుద్యోగులు వేలాదిమంది కోచింగ్ తీసుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం తక్కువ పోస్టులు ఇవ్వడం సరైనది కాదని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని అన్నారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలో ఉన్న వార్డుల సమస్యలు, ప్రవేట్ హాస్పిటల్ దోపిడీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రవేట్ కాలేజీలు, స్కూలు, కోచింగ్ సెంటర్లు, విద్యార్థి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నంద్యాల ప్రజా ప్రతినిధులు అధికారుల అవినీతి అక్రమాల పైన ప్రజా సమస్యల పైన ఈ డివైఎఫ్ఐ నూతన కమిటీ పోరాటానికి సిద్ధమవుతుందని అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను చైతన్యవంతం చేసి సమర్థవంతమైన నాయకుల్ని ఎన్నుకునే విధంగా ప్రచారాలు చేపడుతామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, దుర్గ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులలో ఉన్న డివైఎఫ్ఐ నాయకులు పాల్గొనడం జరిగిందని వారు అన్నారు.

# చేట్లను నరికి పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బిజెపి ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్**



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి ఆధ్వర్యంలో గోస్పాడు మండలం బాబా నగర్ రహదారి వెంట ఉన్న 450 చెట్లను ఒక ప్రముఖ పాఠశాల స్వలాభం కోసం ఎందుకు చేశారో 450 చేట్లను నరికి వేయడమైనది పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ నిమిత్తం ప్రతి ఒక్కరు బాధ్యతగా భారతీయ జనతా పార్టీ జనతా వారధి తరపున జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం బిజెపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్ అందజేశారు.వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటండి దేశం మొత్తం మీద పిలుపుమేరకు లక్షల మొక్కలు కూడా నాటడమైనది అలాంటి సందర్భంగా 450 చెట్లు నరికి వేయడం చాలా బాధాకరమైన విషయము, స్పందించి వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది .నరికిన ప్లేస్ లో మరలా 450 చెట్లను వారి చేత నాటించాలి అని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వి, బి, జి, రాంజీ, చట్టాన్ని రద్దు చేయాలి






## ధరల పెరుగుదల, రైతాంగ సమస్యలపై సెప్టెంబర్ 01న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల డిమాండ్

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అదేవిధంగా వర్షాభావ, కరువు పరిస్థితుల నుండి పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేనందున తక్షణమే ఉపాధి హామీ పనులను ప్రవేశపెట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుదర్శన్ సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి కల్లుబావిరాజు తదితరులు అధికారులకు డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం దీఖవీఖ నియోజకవర్గ కార్యదర్శి కొత్తూరు గంగన్న గారి నాయకత్వంలో స్థానిక ఆర్డీవో కార్యాలయము దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు ఓబి నాగరాజు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వైటి భీమేష్ వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, సిపిఐమాంత్రికి మాజీ సర్పంచ్ హనుమంతు సిపిఐ నాయకులు శివరాములు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు కరువు పెన్షన్లతో పాటు అన్ని రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని కరువు పరిస్థితి ఏర్పడినందున పేద విద్యార్థిని విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానం మేరకు ప్రతి వ్యవసాయ కూలీకి మూడు సెంట్లు స్థలము ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చి నటువంటి కొత్త చట్టం ద్వారా వ్యవసాయ కూలీలు ఎంతో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. . సూపర్ సిక్స్ పథకాలు అరకురా అమలు చేసిందని ప్రజలను మరోసారి మోసం చేయడానికి వీధి వీధిన ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలకు నెలకు 1500 రూపాయలు పథకాన్ని ఇంకెప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వానికి భయపడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలను అదుపు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ధరల నియంత్రానికి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ ఒకటవ తేదీ దేశవ్యాప్తంగా జంతర్ మంతర్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

# జనగణన హ్యాండ్‌బుక్ డేటా సేకరణ నాణ్యత తో చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 24(నంది పత్రిక):-** జన గణన హ్యాండ్‌బుక్ (డీసీ హెచ్ బి ) డేటా సేకరణ, వేకెంట్/లాక్డ్ ఇళ్ల (హెచ్ ఎల్ బి ) సర్వే ప్రక్రియలపై జిల్లా కలెక్టర్, డిస్టిక్ సెన్సెస్ ఇంచార్జ్ అధికారిని విష్ణు మాధురి తో కలిసి సోమవారం కలెక్టరేట్ లోని పి జీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన హ్యాండ్ బుక్ డేటా సేకరణ నాణ్యత తో చేపట్టాలనీ, జనగణన హ్యాండ్‌బుక్ డేటా సేకరణ ప్రక్రియ ఈ నెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే వారం రోజుల సమయం పూర్తయినందున, మిగిలిన గడువులో వేగవంతంగా డేటా సేకరణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విలేజ్ డైరెక్టరీ, టౌన్ డైరెక్టరీ పరిధిలో విద్య, వైద్యం, భూమి, నీటిపారుదల, బ్యాంకింగ్, వ్యవసాయం తదితర 9 ప్రధాన విభాగాలకు సంబంధించిన సంఖ్యాత్మక సమాచారాన్ని కచ్చితంగా సేకరించి నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. విలేజ్ ఆఫీసర్లు, టౌన్ ఆఫీసర్లు తమకు కేటాయించిన డీసీ హెచ్ యాప్/పోర్టల్‌లో సమాచారాన్ని నమోదు చేసి సమర్పించాలనీ అన్నారు. ఛార్జ్ ఆఫీసర్లు సెప్టెంబర్ 15 తర్వాత డేటాను పరిశీలించి ఆమోదిస్తారని, ప్రతి అంశానికి సంబంధించిన సమాచారానికి సంబంధిత శాఖను సమాచార మూలం గా స్పష్టంగా తెలపాలన్నారు. వేకెంట్/లాక్డ్ ఇళ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 2,865 హెచ్ ఎల్ బి బ్లాకులకు గాను ఇప్పటివరకు 103 బ్లాకుల సర్వే పూర్తికాగా, 2,613 బ్లాకుల సర్వే ఇంకా పెండింగ్‌లో ఉందని తెలిపారు. హెచ్ ఎల్ ఓ యాప్‌లో నమోదైన ఖాళీ లేదా తాళం వేసిన ఇళ్లకు సంబంధించిన కారణాలను ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వలసలు లేదా ఇతర కారణాలను యాప్‌లో వెంటనే నమోదు చేసి ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ ఎల్ బి సర్వే ప్రక్రియను కూడా సెప్టెంబర్ 15 వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే ఎన్నికల విధులు ఉన్నప్పటికీ, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ డీసీ హెచ్ బి డేటా సేకరణ, హెచ్ ఎల్ బి సర్వే ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, డేటా ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర జాతీయ స్థాయి అధికారుల తనిఖీల్లో జిల్లా వెనుక పడకుండా ఉండేందుకు ప్రత్యేక అధికారిగా విష్ణు మాధురి ప్రతి మండలాన్ని స్వయంగా సందర్శిస్తూ సిబ్బందికి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.

# రోజాకుంట లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కల్యాణ మండలములోని నాలుగు నూతన ఏసీలను ప్రారంభించిన గోళ్ళ రాజేష్..





## గతంలో నాలుగు ఎసీలకు 2లక్షల రూపాయల విరాళం ఇచ్చిన గోళ్ళ రాజేష్..

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 24 ( నంది పత్రిక )** నాగుల కట్ట వద్ద వెలసిన కళ్యాణ మంటపం, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము అభివృద్ధి కి తన పూర్తి సేవా సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధం అని గోళ్ళ రాజేష్ పేర్కొన్నారు. దేవస్థాన, కళ్యాణమండపం ప్రెసిడెంట్ మేడం సుబ్బగురుమూర్తి తో పాటు కమిటీ సభ్యులందరు గోళ్ళ రాజేష్ ను శాలువాలు,పూల గజ మాలలతో ఘణంగా సన్మానించారూ.పట్టణంలోని స్థానిక రోజాకుంట వీధిలోని నాగుల కట్ట నందు వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నాలుగు నూతన ఏసీలను ప్రారంభించిన నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోళ్ళ రాజేష్ కు స్వామివారి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వచనాలు స్వామివారి విశేష వస్త్రాలను గోళ్ళ రాజేష్ కు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం లోని గోళ్ళ రాజేష్ సహకారంతో ఏర్పాటు చేసిన నాలుగు నూతన ఏసీలను గోళ్ళ రాజేష్ చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణమండపం దేవస్థాన అధ్యక్షులు మేడం శుభ్బ గురుమూర్తి తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అర్చకుల మంత్రాల నడుమ నూతన ఏ.సీ.లను ప్రారంభించినందుకు కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ మండప అధ్యక్షులు మేడం సుబ్బ గురుమూర్తి మాట్లాడుతూ ఇంతకుముందు కళ్యాణమండపం నిర్వహించేందుకు ఆర్థిక సహకారం కావాలంటే ఇంటింటికి తిరిగి ఆర్థిక సాయం అడిగేవారమని అయినప్పటికీ ఇంత పెద్ద మొత్తంలో విరాళాలు వచ్చేవి కావని కానీ గోళ్ళ రాజేష్ ధాతృత్వం కేవలం ఒకే ఒక్కసారి ఈ విధంగా ఏదైనా సహాయం చేయమని అడగగానే అడిగి అడగకుండానే నేరుగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహకారం చెక్కు రూపంలో వెంటనే అందించారని ఇది వారి ఉదార స్వభావానికి,సేవ నేరతికి ఉదాహరణ అంటూ అదే విధంగా నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్నో సేవా కార్యక్రమాలు అద్భుతమని అభినందించతగ్గ కార్యక్రమాలని భవిష్యత్తులో ఆ భగవంతుడి ఆశీర్వచనాలు గోళ్ళ రాజేష్ పై వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఎల్లప్పుడూ సుఖ,శాంతులతో ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుమేడంసుబ్బగురుమూర్తి,వెంకటలక్ష్మి, శైలజ, ఈ.సీ.ఎం.గుప్తా, రామచంద్రుడు,అమరేష్ తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు సామాజిక న్యాయం ఆత్మగౌరవం కల్పించాలి

## -ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించి వలసలను అరికట్టాలి



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 . (నంది పత్రిక ):**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పేదల వ్యతిరేక విధానాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. -తహసీల్దార్ కార్యాలయం లో భారతి కి మండల కార్యదర్శి మహేష్ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పేదలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కల్పించడంతో పాటు ఆర్థిక, రాజకీయ రంగాల్లో తగిన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ పేదలు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను బలహీనపరిచే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని కోరారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు ముఖ ఆధారిత హాజరు, ఐరిస్ విధానం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పని చేసిన కూలీలకు సైతం సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు.రాష్ట్రంలో పేదల భూ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయకుండా ప్రభుత్వ పథకాలకు దూరం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. పేదలు నివాసం కోసం గుడిసెలు వేసుకుంటే పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలను ఉపయోగించి వాటిని తొలగించడం సరికాదన్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక పేదలు వలసలు వెళ్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కరువు ప్రాంతాల్లో పేదలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ నాయకులు మనోహర్, మధు, రవి, కరీముల్లా, దస్తగిరి పాల్గొన్నారు.

# జలధార -జలహారతి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా




**నంద్యాల బ్యూరో, ఆగస్టు 24(నంది పత్రిక):-** జలధార-జల హారతి పనులను వేగవంతంగా ప్రారంభించి, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పెంచాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆదేశించారు. సోమవారం ఉదయం పీజిఆర్ఎస్ హాలు నందు త్రాగునీరు, జలధార- జల హారతి కార్యక్రమం అమలు, పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జలధార కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత జలధార - జల హారతి కార్యక్రమం కింద జిల్లాలో 2,103 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందినట్లు తెలిపారు. ఈ పనుల ప్రగతిని పరిశీలించేందుకు జాతీయ జల మిషన్ బృందం మిత్తూర్, జూపాడు బంగ్లా, నందికొట్కూరు మండలాల్లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. రెండవ విడతలో మంజూరైన జల ధార పనులను కూడా వేగవంతంగా ప్రారంభించి, క్షేత్రస్థాయిలో పనులలో పురోగతిని పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు, నంద్యాల, బండి ఆత్మకూరు, గోస్పాడు, మిత్తూర్ మండలాల్లో ఇంకా జీరో ప్రగతి నమోదు కావడంపై పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభించి, ప్రతి పనికి జియో-ట్యాగింగ్ పూర్తి చేసి, ఫొటోలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జలధార -జల హారతి కార్యక్రమం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి మండలంలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీటి ఎద్దడి ఏర్పడినప్పుడు సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలన్నారు. జలధారజలహారతి కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేసి, జిల్లాను మెరుగైన పనితీరు కలిగిన జిల్లాల జాబితాలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని తెలిపారు

# కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు గారిపై అక్రమంగా నమోదైనటువంటి ఎస్సీ.ఎస్టీ. అట్రాసిటీ కేసును వెంటనే ఎత్తివేయాలి.

## బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు (బి.సి.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు) దస్తగిరి నాయుడు

**నంది పత్రిక ప్రతినిధి** కర్నూల్ జిల్లా లో రాజకీయంగా ఎదుగుతున్న వాల్మీకి /బోయలపై వరుస క్రమంలో మొన్న ఆలూరు శాసనసభ్యులుఅయి నటువంటి విరుపాక్షి గారి పైన, నేడు కాంగ్రెస్ పార్టీ కర్నూలుజిల్లా అధ్యక్షులుబోయ క్రాంతి నాయుడు గారి పైన ఎస్సీ.ఎస్టీ .అట్రాసిటీ కేసులు ఎత్తివేయాలని వాల్మీకి సంఘము నాయకులు డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో రాజకీయంగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందినటువంటి నాయకులు ఎదుగుదలని ఓ ర్వలేక ఎస్సీ. ఎస్టీ. అట్రాసిటీ కేసులు పెట్టడం సరికాదు. ఈనెల 16వ తేదీన మాజీ మంత్రివర్యులు రఘువీరా రెడ్డి గారు కర్నూలు జిల్లా పర్యటనలో సందర్భంగా స్థానిక కార్యాలయం నందు సమావేశంలో భాగంగా కర్నూలు జిల్లా డీ.సీ.సీ.అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు గారు కార్యాలయంలో పనిచేస్తున్న అబ్బాయిమీద కులం పేరుతో దూషించాడని అక్కడ ఉన్నటువంటి కొంతమంది దళిత సోదరులు లేనిపోని విషయాలను సృష్టించుకుని అధ్యక్షులు బోయక్రాంతి నాయుడు గారి పై అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సరికాదు. ఏదైనా మీకు అంతర్గత రాజకీయ సమస్యలు ఉంటే మీ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలి కానీ, కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం, పర్సనల్ విషయాలు మీ పార్టీ అధిష్టానంతోనే చర్చించుకోవాలి కానీ కేసులు పెట్టడం వరకు పోరాదు అంతా ఒకే పార్టీ వారే కాబట్టి ఐకమత్యంగా ఉండాలి. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ కొద్దిగా బలంపుంజు కుంటుంది.దాన్ని కూడా మీరు మధ్యలో తుంచి పాడేస్తున్నారు. కావున మా దళిత సోదరులు వెంటనే కేసు వాపస్ తీసుకోవాలని కోరుతున్నాము. అలాగే అక్కడ ఉన్నటువంటి పోలీస్ వారు (ఎస్.పి.డి.ఎస్. పి)దీనిపైన నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో బీసీ ఫెడరేషన్ ఆదోని పట్టణ లీగల్ అడ్వైజర్ వాల్మీకి రామాంజనేయులు, మరియు వాల్మీకి సంఘం నాయకులు, ఆర్ రామకృష్ణ, బి. సంజీవ్, బి.చిన్న ఈరప్ప,ఆర్.వి. మోహన్ బాబు, మధిర ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



నంది పత్రిక

మంగళవారం 25 - 08 -2026

# సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పర్యటన

## జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా




**నంద్యాల బ్యూరో, ఆగస్టు 24(నంది పత్రిక):-** భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సార్ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -2026) ప్రక్రియలో భాగంగా నంద్యాల జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్‌గా నియమితులైన పి. ప్రశాంతి, ఐ.ఏ.ఎస్. ఆగస్టు 25, 26 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారు అని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. ఆగస్టు 25 న ఉదయం 10 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి 134ఆళ్లగడ్డ, 135శ్రీశైలం, 139నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. అనంతరం సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నంద్యాల ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం నంద్యాల లోనే రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 26న ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు జిల్లాలోని అన్ని ఈరో లు, ఏఈ ఆర్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించి సార్ ప్రక్రియ పురోగతి, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలను సమీక్షించనున్నారు. సార్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలపరిమితికి అనుగుణంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు ఇవ్వనున్నారు.

# విజయవాడ వాస్సర్ ల్యాబ్ బృందం ఆధ్వర్యంలో పంటల పరిశీలన

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 24 :** బండి ఆత్మకూరు మండల పరిధిలోని అయ్యవారి కోడూరు, పరమటూరు, భోజనం, ఈర్నపాడు గ్రామాల్లో విజయవాడకు చెందిన వాస్సర్ లాబ్స్ ఎపి ఎఐఎంఎస్ సాంకేతిక నిపుణులు సోమవారం క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు అందిస్తున్న వాతావరణ సూచనలు తుఫాను మరియు కరువు హెచ్చరికలు యాప్ పనితీరు వాసర్ ల్యాబ్ సాంకేతిక సిబ్బంది సాయి చరణ్, తిరుపతి, సమన్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట సాగు విస్తీర్ణం పంట ఆరోగ్య స్థితి మరియు యాజమాన్య పద్ధతులపై సమాచారము రైతులకు యాప్ ద్వారా పొందవచ్చని వారు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతుల సాగు చేసిన పంట పొలాలు యొక్క ఆరోగ్య స్థితి యాప్ లో అప్రమతంగా వచ్చిన పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ శాఖ ద్వారా వస్తున్న వాతావరణ సందేశాలు మరియు పంట స్తితి గతులు రైతులకు అవగాహన కల్పించి వెంటనే చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను పంపుతున్నామని వారు తెలిపారు. యాప్ ద్వారా క్షేత్ర స్థాయిలో తీసుకున్న వాస్తవాలను మరియు అభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేస్తామని వారు తెలిపారు.

**వంద శాతం ల్యాండ్ పార్సెల్ బుకింగ్ చేయాలి** ఈ ఖరీఫ్ 2026న రైతులు సాగుచేసిన పంట పొలాలతో పాటు బీడు భూములు కలిగిన ల్యాండ్ పార్సెల్ ను ఈ పంట యాప్ లో బుకింగ్ చేయాలని సిబ్బందిని ఏఓ పవన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏఈఓ లక్ష్మయ్య, వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ,అంజలి పలువురు రైతులు పాల్గొన్నారు.





# ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యం.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల రూరల్. ఆగస్ట్ 24 . (నంది పత్రిక ):**ఎక్కువ రోగాలు కలుషిత నీటివల్లే వస్తున్నాయని, వాటి నివారణకు, ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో నంద్యాల ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల మండలం గుంతనాల గోస్పాడు మండలం జిల్లెల్ల, పసురపాడు గ్రామ మజరా శ్రీరామ నగర్ గ్రామాలలో నంద్యాల ఎంపీ నిధులతో ఒక్కొక్క మినరల్ వాటర్ ప్లాంట్ కు రూ. 5 లక్షలతో మూడు గ్రామాల్లో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఈ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందనీ. ప్రతి గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల ఎంపీడీఓ సుగుణశ్రీ, నంద్యాల రూరల్ తహసీల్దార్ శ్రీవాణి, పసురపాడు టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆళ్లగడ్డ పుండరీకాక్ష రెడ్డి, ఆళ్లగడ్డ తులశీశ్వరరెడ్డి, గుంతనాల గ్రామ మాజీ సర్పంచ్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# బ్రెయిన్ స్ట్రోక్ తో ఆగిన యువగుండె

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 24:** బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా యువ గుండె ఆగిపోయింది. బ్రెయిన్ స్ట్రోక్ గురై నెల రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మనోహర్ అనే సైట్ ఇంజనీర్ మృతి చెందాడు. గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన మనోహర్(30) తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో, బండి ఆత్మకూరు కు చెందిన మేనత్త ఎల్లమ్మ ( విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ) చేరదీసింది. ఎంతో ఉన్నతంగా చదివించి 16 నెలల క్రితం వాడాలకు చెందిన మానసతో ఘనంగా వివాహం జరిపించింది. మనోహర్ ఓర్వకల్లు మండలంలో రిలయన్స్ కంపెనీ నిర్వహిస్తున్న క్యాంపా లో సైట్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. నెలరోజుల క్రితం ఉన్నట్టుండి మనోహర్ తెల్లవారుజామున బ్లడ్ ప్రెషర్ ఎక్కువై బ్రెయిన్ స్ట్రోక్ కు గురైయ్యాడు. దీనితోపాటు పక్షవాతానికి కూడా గురి కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో తిరిగి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మనోహర్ సోమవారం చెందాడు. మనోహర్ భార్య ఏడు నెలల గర్భవతి అని తెలుస్తోంది. భర్త మృతి చెందాడు అన్న విషయం తెలిసిన వెంటనే భార్య సొమ్మసిల్లి పడిపోయింది. తన ఒక్కగానొక్క మేనల్లుడు మృతి చెందడంతో, మేనత్త ఎల్లమ్మ గుండెలు పగిలేలా రోదిస్తూ ఉండటంతో తోటి మహిళలు కూడా కన్నీరు మున్నీరు అయ్యారు. ఎలాంటి దురలవాట్లు లేని మనోహర్ బ్రెయిన్ స్ట్రోక్ గురై మృతి చెందిన సంఘటన అందరిలోనూ ఆందోళన కలిగిస్తుంది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలుపుగోలుగా ఉండే మనోహర్ మరణాన్ని స్నేహితుడు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. మనోహర్ స్వగ్రామం గడివేముల మండలం కరిమద్దెల కావడంతో దేహాన్ని అక్కడికి తరలించారు.

### ఒత్తిడికి కారణాలు ఎన్నో!

మానవుల జీవన శైలిలో ప్రస్తుతం ఒత్తిడి సర్వసాధారణమైపోయింది. విధి నిర్వహణలో క్రింది స్థాయి ఉద్యోగులు మొదలుకొని, సాధారణ మానవులు సైతం వొ త్తిడికి గురి అవుతూ ఉన్నారు. ఇందుకు కారణాలు ఎన్నో ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఒత్తిడి కారణంగా మెదడులో రక్తనాళాలు గూడు క ట్టుకోవడం, రక్తప్రసరణ ఆగిపోవడం, కండరాల వ్యవస్థ క్షీణించి పోవడం, చిన్న మెదడులో గుడి భాగానికి ఎడమ భాగానికి అనుసంధానం చెయ్యడం లాంటి సంఘటనలు జరగటంతో పాటు కుడి పక్క ఉన్న మెదడు పక్కకు జరిగే పరిస్థితి ఉంటుందని వైద్యాధికారి దినేష్ బాబు పేర్కొంటున్నారు. మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉండటం, షుగరు,మద్యపానం ధూమపానాలు లాంటి అలవాట్ల కారణంగా మెదడు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని, ఈ కారణంగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో పాటు పక్షవాతంలాంటి సంఘటనలు కూడా జరుగుతాయని అంటున్నారు. తల కు ఎప్పుడైనా కనిపించని గాయాలు అయినప్పుడు, ఏమవుతుందిలే, అని నిర్లక్ష్యం వహించినప్పుడు మెదడులో రక్తనాళాలు గూడుకట్టుకొని బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, వ్యాయామం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచిస్తున్నారు. ఆహార జీవనశైలిలో కూడా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని అంటున్నారు.ఒంటరిగా ఉండటంవల్ల



ఆలోచనలు అధికమై మెదడు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని, ఇలాంటి సందర్భాల్లో టెలి మానస్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేస్తే వారు ఈ విషయంపై కౌన్సిలింగ్ నిర్వహించే అవకాశం ఉంటుందని వైద్యాధికారి దినేష్ బాబు పేర్కొన్నారు.

# రైతులకు సాగునీరు విడుదల చేయాలి ...



## వైఎస్ఆర్సిపి హైపవర్ కమిటీ. వైయస్సార్సీపి హై పవర్ కమిటీని అడ్డుకున్న పోలీసులు.

**జూపాడుబంగ్లా ఆగస్టు: 24 :(నంది పత్రిక)** పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రాయలసీమకు జరుగుతున్న జలద్రోహానికి నిరసనగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'సమరభేరి' పర్యటనను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది.శ్రీశైలం ప్రాజెక్టు వద్ద నీటి స్థితిని, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పరిస్థితులను పరిశీలించేందుకు పోతిరెడ్డిపాడుకు వెళ్తున్న వైఎస్సార్సీపీ నేతలు మాజీ మంత్రి శైలజానాథ్, జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుర్తి ప్రకాష్ రెడ్డి , దారా సుధీర్ లను పోలీసులుఅడ్డుకున్నారు. పోలీసులు ముందుకు వెళ్లకుండా నిలిపివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్సార్సీపీ శ్రేణులు, నాయకులు రహదారిపైనే బైఠాయించి నిరసన తెలిపారు.అనంతరం వారు మీడియా సమావేశంలోమాట్లాడారు శ్రీశైలంలో తగినంత నీటి మట్టం ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు, పోతిరెడ్డిపాడుకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హంద్రీ-నీవా, పోతిరెడ్డిపాడులను పూర్తి సామర్థ్యంతో నడపాలని వారు డిమాండ్ చేశారు. రాయలసీమ జిల్లాల రైతు హక్కుల కోసం శాంతియుతంగా పర్యటించేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం అప్రజాస్వామికమని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రభుత్వంపైమండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా శ్రీశైలం బ్యాక్‌వాటర్‌ను తెలంగాణ ప్రభుత్వం పంప్‌హౌస్‌ల నుంచి 5 కాలువల ద్వారా 4,000 క్యూసెక్కుల నీటిని తరలించి, 3.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ300గ్రామాలను సస్యశ్యామలం చేస్తోంది.మనకు 855 అడుగుల నుంచే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని తీసుకునే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. మరోవైపు 800 అడుగుల నుంచే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఎల్లూరు, జొన్నలబొగూడ, గుడిపల్లి వద్ద ఉన్న మూడు లిఫ్ట్‌లతో తెలంగాణ 40 టీఎంసీల నీటినితరలించి3.50లక్షల ఎకరాలకుసాగునీరు అందిస్తోంది.

శ్రీశైలంలో 875 అడుగులు ఉండగా, 855 అడుగుల నుంచే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తీసుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. పోతిరెడ్డిపాడు ద్వారా బనకచర్ల, ఎస్ఆర్‌బీసీ, కే.సీ. కెనాల్‌లకు నీటిని అందించి రిజర్వాయర్లను నింపితే రైతులకు మేలు జరుగుతుంది.సాగునీరు లేక నందికొట్కూరు రైతులు ఎకరాకు సుమారు రూ.20 వేల వరకు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే శ్రీశైలం నీటిమట్టం తగ్గకముందే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని విడుదల చేసి అవుకు, గోరుకల్లు వెలుగొండ తదితర రిజర్వార్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, రమణ, తోకలకృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించి వలసలను అరికట్టాలి

## పేదలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కల్పించాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**నందిపత్రిక -ప్యాపిలి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పేదల వ్యతిరేక విధానాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కార్యదర్శి మహేష్ నేతృత్వంలో తహసీల్దార్ భారతి కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వేరే ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కరువు ప్రాంతాల్లోని పేదలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కల్పించడంతో పాటు ఆర్థిక, రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని' పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పేదల భూ సమస్యలు తీవ్రమవుతున్నాయని, సాగులో ఉన్న ప్రభుత్వ భూములను రికార్డుల్లో నమోదు చేయకపోవడంతో పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని ఆరోపించారు. 22-ూ నిషిద్ధ జాబితాలో ఉన్న పేదల భూములకు ఒరిజినల్ అడంగల్, 1-దీ రికార్డులు అందించి పట్టాలు మంజూరు చేయాలన్నారు.కరువు పరిస్థితుల దృష్ట్యా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించి వలసలను అరికట్టాలి.ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి నెలకు రూ.10,000 కరువు పెన్షన్, ఉచితంగా నిత్యావసర వస్తువులు అందించాలి.గ్రామాల్లో పేదలకు 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందించాలి.పేద విద్యార్థుల ఫీజులు రద్దు చేసి ఉచిత విద్యకు భరోసా కల్పించాలి.అటవీ హక్కుల పరిరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలి. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో మనోహర్, మధు, రవి, కరీముల్లా, దస్తగిరి పాల్గొన్నారు.

# వెలుగోడు లో కృష్ణాష్టమి వేడుకలు.

**వెలుగోడు ఆగస్టు 24 నంది పత్రిక :** వెలుగోడు పట్టణంలో సెప్టెంబర్ 4వ తేదీన శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు యాదవ సోదరులు సోమవారం సాయంత్రం ప్రకటించారు. ఈ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సంజీవరాయ దేవాలయము నందు వారు ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేస్తారు. స్థానిక వాసవి కళ్యాణమంటపములో పూజా కార్యక్రమాలను నిర్వహించి , భోజనానంతరము గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జనార్ధన్, రఘురాముడు, వెంకటయ్య, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, ఎల్లయ్య, వెంకటయ్య, శేఖర్, సుమన్ నిర్వహించారు.



## నగరపాలక సంస్థకు 31 వినతులు.

### అదనపు కమిషనర్ శారదా దేవి .



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 9 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 22 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని, వాటర్ కనెక్షన్ లేకున్నా బిల్ వస్తోంది సరిచేయాలని, అనారోగ్యం వలన విధులకు హాజరు కాలేక పోయాను, ఆరోగ్యం కుదుటపడినందున విధుల్లోకి తీసుకోవాలని, రవీంద్ర నగర్ లో తెలుగుగంగ పైప్ ల్నే మరమ్మతులకు తవ్వారు పూడ్చలేదని, ఆగిపోయిన సిసి రోడ్డు పూర్తి చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, సింగాల గుంటలో మా ఇంటికి దారిలేకుండా చేశారని, మాస్థలం ఆక్రమించి నిర్మాణాలు చేశారు సర్వే చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలని, తిలక్ రోడ్ నాగాలమ్మ గుడి వద్ద గుంతలు పూడ్చాలని, పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద సిగ్నల్స్ మరమ్మతులు చేయించాలని, లక్ష్మీపురం వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ శుభ్రం చేయించాలని, శ్రీనివాస నగర్ ఎస్బిఐ కాలనీలో ప్లాట్ పామ్ ఆక్రమించారు పరిశీలించాలని, చేపల మార్కెట్ వినాయక స్వామీ గుడి వద్ద కుళాయి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, ఏసీపీ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రైతాంగం పోరాటానికి సిద్ధం కావాలి

### సెప్టెంబర్ 1న 'చలో తెలుగు గంగ' ప్రాజెక్టును విజయవంతం చేయండి

### దాదాపు 500 ట్రాక్టర్లతో ప్రాజెక్టును ముట్టడిస్తాం: మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణిరెడ్డి

**వెలుగోడు (ఆగస్టు 24) నంది పత్రిక:** శ్రీశైలం ప్రాజెక్టులో రాయలసీమకు అవసరమైన నీటి నిల్వ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆ నీటిని పొలాలకు అందించకుండా నిర్లక్ష్యం చేస్తోందని వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ రైతాంగం తమ సాగునీటి హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో శ్రీశైలంలో కేవలం 90 టీఎంసీల నీరున్నప్పుడే మే 10 వరకు నీరందించాలని డిమాండ్ చేశామని, ఇప్పుడు ఏకంగా 170 టీఎంసీల నీటి నిల్వ ఉన్నా అధికార పార్టీ నాయకులు నోరు విప్పకపోవడం శోచనీయమని అన్నారు.శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అసెంబ్లీలో రైతుల ప్రధాన సమస్య అయిన సాగునీటిపై మాట్లాడకుండా మౌనం వహించడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.వెలుగోడు మండల పరిధిలోని వన్‌ఆర్ (1 ఆర్), వన్‌ఎల్ (1 ఎల్) తూములకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. నంద్యాల జిల్లా రైతాంగ జీవనాధారమైన ఈ సాగునీటి సమస్యను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించి, ఇతర ప్రాంతాలకు నీటి తరలింపును వెంటనే నిలిపివేయాలన్నారు. తెలుగు గంగ ఆయకట్టు పరిధిలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో తెలుగు గంగ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దాదాపు 500 ట్రాక్టర్లతో తెలుగు గంగ ప్రాజెక్టును ముట్టడిస్తామని, రైతులకు నీరు అందే వరకు ఈ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, ఇలియాస్ ఖాన్, లాలం రమేష్, మాజీ సొసైటీ డైరెక్టర్ మేలు శివయ్య, షంషీర్ అలీ, దేశం తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ జయపాల్, వైకాపా నాయకులు పదిరే సుంకన్న, నసరుల్లా ఖాన్, గుర్రం శేఖర్ రెడ్డి, బిసన్న శీను, గోవిందు, రమణారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టికల్చర్ ద్వారా రైతులకు ప్రభుత్వము ఇస్తున్న సబ్సిడీని వినియోగించుకోండి



**నంది పత్రిక ఆత్మకూరు..** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఉద్యాన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారిణి కె. చందన సూచించారు. ముష్టపల్లి లో మిరప పంట ను సందర్శించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోపం మరియు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ఉద్యాన పంటల సాగులో నీటి సంరక్షణ మరియు నేలలో తేమ పరిరక్షణకు రైతులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం రైతులకు వివిధ రాయితీ పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

**ఫార్మ్ పాండ్స్‌కు 50% రాయితీ** వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవడానికి ఫార్మ్ పాండ్స్ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఫార్మ్ పాండ్స్‌కు 50 శాతం రాయితీ, గరిష్టంగా రూ.90,000/- వరకు ప్రభుత్వ సహాయం అందించబడుతుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని కొంతవరకు అధిగమించవచ్చు.

**వీడ్ మ్యాట్‌కు రాయితీ** పండ్ల తోటలు మరియు ఇతర ఉద్యాన పంటల్లో నేలలో తేమను పరిరక్షించడంతో పాటు కలుపు మొక్కల నియంత్రణకు వీడ్ మ్యాట్ ( వాటర్ మ్యాట్) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. వీడ్ మ్యాట్‌కు చదరపు మీటరుకు రూ.25/- చొప్పున రాయితీ అందుబాటులో ఉంది. వీడ్ మ్యాట్ వినియోగం ద్వారా నీటి ఆవిరీభవనాన్ని తగ్గించి, నేలలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచడంతో పాటు కలుపు నియంత్రణకు సహాయపడుతుంది. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి సంరక్షణ, తేమ పరిరక్షణ మరియు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. ఆసక్తి కలిగిన రైతులు సంబంధిత ఉద్యానశాఖ అధికారులు/రైతు సేవా కేంద్రాలను సంప్రదించి రాయితీ పథకాల వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్దేశిత సమయంలో, నాణ్యతతో పరిష్కరించాలి..

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంపొందించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి, వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో పెండెన్సీ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అలా పరిష్కరించి నప్పుడే ప్రజల్లో అర్జీల పరిష్కారం పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీ తిరిగి ఓపెన్ కాకుండా సంబంధిత అధికారి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. సంబంధిత అధికారి, ఫిర్యాదు దారులకు సరైన విధంగా స్పష్టంగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామి, జాన్ ఇర్విన్, సమగ్ర శిక్ష ఏపీసీ అనూరాధ, డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో క్రీడా రంగం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ రావు

### కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు

### ఎన్.డి విజయ జ్యోతి

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ క్రీడల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి, కడప అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి జకరయ్య మాట్లాడుతూ జిల్లాలో క్రీడా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కడప వైఎస్సార్ స్టేడియంలో హాకీ గ్రౌండ్ అభివృద్ధికి సుమారు రూ.7 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోకపోవడం దారుణమని వారు విమర్శించారు. అదేవిధంగా స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ వినియోగంలో లేకపోవడం, జిమ్నాస్టిక్స్ కోసం కోట్లు నిర్మించినప్పటికీ అది కూడా ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన క్రీడా మౌలిక సదుపాయాలు నిరుపయోగంగా ఉండటం వల్ల క్రీడాకారులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.క్రీడా విభాగంలో క్రీడాకారులు, యువతకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, బాధితుల తరపున న్యాయం జరిగే వరకు పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. క్రీడా రంగంలో పారదర్శకత, ప్రతిభకు ప్రాధాన్యత, క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్.కె. రోజా క్రీడల మంత్రిగా పనిచేసిన సమయంలో క్రీడా రంగంలో రూ.100 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలు, వివాదాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై సమగ్ర విచారణ చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, అవసరమైతే సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం క్రీడా విభాగం రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్ రావు పార్టీ నాయ కులు, కార్యకర్తలతో సమావేశమై క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు. క్రీడా కమిటీల ఏర్పాటుకు సంబంధించి ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, కేకేసీ జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాషా, జహూర్ బాల మంద్ కడప జిల్లా అధ్యక్షులు పుల్లూరు భాష, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, డీసీసీ ఉపాధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, కేకేసీ నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, కేకేసీ నగర ఉపాధ్యక్షులు జాకీర్ అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, 8వ డివిజన్ నాయకురాలు షబానా, సుబ్రహ్మణ్యం, శివ జోహార్, అహ్మద్, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహా , అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు శీలం గంగయ్య, సిరాజుద్దీన్, నీలం , సంతోష్ ,దినకర్, రాయుడు, మస్తాన్ వల్లి, దాసరి శివశంకర్, అబ్బుల్ హమీద్, పగడాల నరసింహ, డీసీసీ కార్యదర్శి అబూతలహా, సిటీ నగర ఉపాధ్యక్షులు అంజన్ కుమార్, సాదిక్, మహబూబ్ బాషా, అస్గర్ భాష, మస్తక్ అలీ, యూసుఫ్ భాష, డీసీసీ కోశాధికారి పాలెం ఆదిప్రసాద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాలగిరి శివ, రఫిక్ మొహిద్దీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ఫేజ్5 కింద జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ, రీ సర్వే , ఎలక్షన్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం సీసీఎల్ఏ అన్ని రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించనున్న సందర్భంగా మ్యుటేషన్‌కు సంబంధించి ప్రస్తుతం గ్రాఆ గడువు దాటి పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. బుధవారం నాటికి ఎలాంటి బీయాండ్ గ్రాఆ పెండింగ్ లేకుండా చూడాలన్నారు... సాంకేతిక కారణాలు ఉన్న కేసులను మినహాయించి, మిగిలిన అన్ని పెండింగ్‌లను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఓర్వకల్లు మండలంలో 13 మ్యుటేషన్ కేసుల్లో 6 కేసులకు నోటీసులు ఇవ్వలేదని, 2 కేసుల్లో ఫీల్డ్ విజిట్ జరగలేదని, 3 కేసుల్లో ప్రాసెసింగ్ పూర్తికాలేదని, కృష్ణగిరి మండలంలో 10 కేసుల్లో నోటీసులు, ఫీల్డ్ విజిట్, ప్రాసెసింగ్‌కు సంబంధించి సంబంధిత అధికారులు వీఆర్వోలతో వివరాలు రీ-వెరిఫై చేసి రీ-రిపోర్ట్ సమర్పించాలన్నారు. అలాగే పెద్దకడుబూరు మండలంలో ఆగస్టులో నిర్వహించిన 7 మ్యుటేషన్లలో 2 మ్యుటేషన్లకు సంబంధించి నోటీసులు ఇవ్వకపోవడం, ఎంక్వైరీ నిర్వహించకపోవడం, ప్రొసీడింగ్స్ జారీ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో మరోసారి మాట్లాడి, నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఆన్‌లైన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో నమోదు (రికార్డ్ ఆఫ్ రైట్స్)కు సంబంధించిన ఫిర్యాదులను సమగ్రంగా నమోదు చేసి, నిర్దిష్ట ప్రక్రియ మేరకు పరిష్కరించాలన్నారు. గ్రాఆకు సంబంధించిన ప్రతి కేసును గ్రాఆమీలో నమోదు చేసి, కేసు అడ్మిషన్, నోటీసుల జారీ, విచారణ, ఫైనల్ హియరింగ్, ఉత్తర్వుల జారీ, డిస్పోజల్ వరకు ప్రతి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రీ సర్వే కి సంబంధించి ఫేజ్5 గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కర్నూలు రూరల్, రుద్రవరం, కోడుమూరు, కౌతాళం తదితర గ్రామాల్లో గ్రౌండ్ ట్రూథింగ్ పూర్తయినప్పటికీ సంబంధిత లాగిన్లలో ప్రక్రియ పూర్తి చేయడంలో జాప్యం జరుగుతున్నందున, ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలన్నారు.. ఫేజ్4 కి సంబంధించి పెండింగ్ లో ఉన్న గ్రామాల్లో మిగిలిన ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, తదుపరి దశకు పంపించాలన్నారు. సాగులో ఉన్న భూముల విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా యథాతథంగా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూవివాదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అందుకొరకే ఉలోనే వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివాదాలకు అవకాశం లేకుండా రికార్డులను సరిచేయాలన్నారు. 22ఏకి సంబంధించి పెండింగ్ లో ఉండే కేసులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా నోటీసుల పంపిణీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విచారణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫారమ్‌లు 6, 7 & 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆదోని ఆర్డీఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## నా తెలుగు దేశం-- నాభాద్యత.

### ఇంటింటికి టిడిపి కార్యక్రమం.

**బేతంచెర్ల ఆగస్టు 24 ( నంది పత్రిక ).** నా తెలుగుదేశం. నా బాధ్యత. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో కార్యకర్తలకు పిలుపు ఇచ్చిన కన్వర్ ఇంచార్జ్ ఎన్ రవీంద్ర నాయక్ ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా, కేంద్ర మాజీ మంత్రి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు,సోమవారం ముద్దవరం గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బుగ్గానిపల్లె పల్లె శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రవీంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక వైపు సంక్షేమం,రెండోవైపు అభివృద్ధి అనేనినాదంతో ముందుకు దూసుకెళ్లి పోతున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం తప్ప,మరో ఆలోచన లేకుండా ముందుకు వెళ్తున్న దని వారన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా,డీఎస్సీ నిర్వహించి 16 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వాన్ని, వైసిపి పార్టీ ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తుందని వారు అన్నారు ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మాని, రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి మద్దతు ఇవ్వాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి,ఎస్పీ పవన్ ఇబ్రహీం, మధు,సయ్యద్,ఉమర్ తదితరులు పాల్గొన్నారు



## కోడి పందాలు ఆడుతున్న 5 మంది వ్యక్తులపై కేసు నమోదు.

### మరో 7 మంది వ్యక్తులు పరారు.

### 2 కోడిపుంజులు,3 బైకులు, 3 సెల్ఫోన్, రూ 20600 నగదు స్వాధీనం.

**రుద్రవరం (ప్రతినిధి ఆగస్టు 24 (నంది పత్రిక):** మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్న 5 మంది వ్యక్తులపై సిరివెళ్ల సిఐ డి రాము కేసు నమోదు చేసినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. సోమవారం ఎస్సై జయప్ప మాట్లాడుతూముత్తలూరు గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిరివెళ్ల సిఐ డి రాము ఆధ్వర్యంలో ఇబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. ఈ దాడుల్లో టి లింగం దిన్నె గ్రామానికి చెందిన బోయ రామ నరసింహుడు, రుద్రవరం కు చెందిన రెడ్డి పల్లె భాష, చంద లూరు గ్రామానికి చెందిన గోపాలయ్య, హరినగరం గ్రామానికి చెందిన పెసుగొండ శ్రీనివాసులు, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన సాలు అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో7 వ్యక్తులు పారిపోయారన్నారు. పట్టుబడిన వీర వద్ద నుంచి 3 సెల్ ఫోన్లు, 3 మోటర్ సైకిల్లు, 2 కోడిపుంజులు, రూ 20600 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## దేవుని కడప ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణకు వైభవంగా శ్రీకారం

### ఆగమ శాస్త్రోక్తంగా ప్రారంభమైన పవిత్ర వైదిక కార్యక్రమాలు



**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 24** దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జీర్ణోద్ధారణ అష్టబంధన మహాసం ప్రోక్షణ కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో, ఆగమ శాస్త్రోక్తంగా ఘనంగా ప్రారంభమ య్యాయి. మొదటి రోజు ఉదయం 8 గంటలకు మనోన్మాన ప్రమాణ శాంతి హోమం, కుంభస్థాపన, పంచాగ్ని ప్రణయనం, శాత్తుమొర తదితర వైదిక కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు యాగశాలలో ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ఆగస్టు 25న అష్టబంధనం:** మంగళవారం ఉదయం 7.30 గంటలకు చతుస్థానార్చన, ఏకశీతి కలశ స్నపనం, మూర్తి హోమం, అష్టబంధనం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు శయ్యాధివాసం, తత్వ హోమాలు, శాంతి హోమం, శాత్తుమొర కార్యక్రమాలు జరుగుతాయి.

**ఆగస్టు 26న మహాసంప్రోక్షణ:** బుధవారం ఉదయం 7 గంటలకు చతుస్థానార్చన, మూర్తి హోమం, ప్రాయశ్చిత్త హోమం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 9.45 నుంచి 11.30 గంటల వరకు శ్రవణా నక్షత్రం, తులా లగ్నంలో మహా పూర్ణాహుతి, మహాసంప్రోక్షణ, కళాకర్షణ కార్యక్రమాలను ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.మహాసంప్రోక్షణ అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవో రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నోటీసుదారులు విచారణకు హాజరవ్వాలి.

### నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం. జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 86626 ఓటర్లకు నోటీసులు అందించామని, వీరందరూ కూడా ఖచ్చితంగా విచారణకు హాజరు కావాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం. జయకృష్ణ తెలిపారు. సోమవారం రాత్రి నగరంలోని పోస్టల్ కాలనీలోని సచివాలయంలో నోటీసులు అందుకున్న వారు ఎంత మంది హాజరయ్యారు తదితర విషయాలను ఓటర్ నమోదు అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులు అందుకున్న వారంతా విచారణకు హాజరు అయ్యేలా అధికారులు శ్రద్ధ వహించాలని తెలిపారు. హాజరైన వారు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన 11 డాక్యుమెంట్లలో 1987 ముందు జన్మించినట్లయితే ఓటరు స్వంతానికి సంబంధించి ఒక డాక్యుమెంట్, 1987 తర్వాత 2004 మధ్యలో జన్మించినట్లయితే ఓటరు యొక్క ఒక డాక్యుమెంటు మరియు తల్లి లేక తండ్రి యొక్క ఒక డాక్యుమెంట్ డాక్యుమెంట్లు, 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించినట్లయితే ఓటర్ డాక్యుమెంటు మరియు తల్లి మరియు తండ్రి యొక్క డాక్యుమెంట్లు సమర్పించాలని తెలియజేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను పక్కాగా మైంటైన్ చేయాలని సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సూపర్ వైజర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## ఆళ్లగడ్డలో ఘనంగా క్లియా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 24 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని జీవిత బీమా సంస్థ కార్యాలయంలో సోమవారం సి ఎల్ ఐ ఏ(క్లియా) ఛానల్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల క్రితం కార్పొరేషన్ వారు చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఛానల్ ద్వారా ప్రతి ఏటా నూతన పాలసీలు, ప్రీమియం సేకరిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్లు అందరికీ మేనేజర్ శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పరిపాలన అధికారి కరణం మురళీధర్ రావు, సి ఎల్ ఐ ఏ లు ఎన్ వి వి సత్యనారాయణ, ఖాసీంవలి తదితరులు పాల్గొన్నారు



## హెల్త్ సెంటర్ కు భూమి పూజ చేసిన.. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య





**జూపాడుబంగ్లా, ఆగస్టు :24: (నంది పత్రిక )** మండల పరిధిలో ని తరిగోపుల గ్రామంలో సోమవారం తరిగోపుల గ్రామంలో స్థానిక ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మించనున్న నూతన హెల్త్ సెంటర్ కు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.15వ ఫైనాన్స్ ద్వారా 36 లక్షల రూపాయలతోతరిగోపుల గ్రామఅభివృద్ధిలో మరో ముందడుగు ప్రజల ఆరోగ్యానికి మరింత భరోసా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గిరీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి,తర్తూరు దేవాలయ కమిటీ చైర్మన్ మండడి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండడి దొరబాబు రెడ్డి, బి. రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రవికాంత్, పి. లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దూరు సుధాకర్, కె. రవికుమార్ యాదవ్, కే. వెంకటేశ్వరరావు, బాబు, యాదవ్, దూదేకులశాలు, శివరాం రెడ్డి, సంపత్ కుమార్ యాదవ్, లింగాపురం నాగిరెడ్డి, మండల అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్



నాయక్, ఎంపీడీవో డీ. గోపికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈనాగేంద్రబాబు, పి ఆర్ ఏ ఈ బషీర్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న, అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు .

## ఏడో వార్డులో టిడిపి ఇంటింటి ప్రచారం.



**నందికొట్కూరు ఆగష్టు 24( నంది పత్రిక )** మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డు 76వ బూత్ లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశాల మేరకు సోమవారం టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జాన్ (సౌదీ చాంద్ ) ఆధ్వర్యంలో టిడిపి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల పరిపాలనలో అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాల వివరాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సౌదీ చాంద్ భాష వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఇచ్చిన హామీల నెరవేరుస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆశీర్వదించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గౌండ అబ్దుల్లా, పటాన్ రసూల్ ఖాన్ మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## సమాజ సేవకునికి ఘన సత్కారం




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 24 నంది పత్రిక** ఆళ్లగడ్డకు చెందిన అమ్మ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. బిజ్జల నగేష్ ను సోమవారం మండల అధికారులు ఘనంగా సత్కరించారు. అనాధ శవాలకు అంత్య క్రియలతో పాటు సమాజసేవయే పరమావధిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నగేష్ డాక్టరేట్ పురస్కారంతోపాటు, పలు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, మున్సిపల్ కమిషనర్ కిశోర్ లు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## లారీ డ్రైవర్‌పై దాడి చేసిన బ్రేక్ ఇన్‌స్పెక్టర్ డ్రైవర్



**నంద్యాల, ఆగష్టు 24, ( నంది పత్రిక)**గాజువాకలో రవాణా శాఖ అధికారి డ్రైవర్ దురహంకారం రక్తం వచ్చేటట్టు లారీ డ్రైవర్‌పై పిడుగుద్దులతో దాడి చేసిన రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్ పార్వతి డ్రైవర్‌షీలానగర్ మారుతి జంక్షన్ వద్ద లారీ డ్రైవర్ వాహనం ఆపలేదని లారీని ఓవర్ ట్రాక్ చేసిన ఇన్‌స్పెక్టర్ పార్వతిఇన్‌స్పెక్టర్ పార్వతి సమక్షంలో ఆమె డ్రైవర్ వీరంగం, లారీ డ్రైవర్‌పై పిడుగులతో దాడి విచక్షణ రహితంగా దాడి చేయడంపై ఆంధ్రప్రదేశ్ లారీ అసోసియేషన్ సభ్యులు ధర్నాకు సిద్ధం..

## ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

### పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్--



**నంద్యాల క్రైం, ఆగస్టు 24(నంది పత్రిక):–** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సునీల్ షోరాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 113 ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, చట్ట పరిధిలో పరిష్కరించి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. సంబంధిత పోలీసు అధికారులు ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని సూచించారు.

## ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "స్టార్టప్ కడప" ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ దేశానికే ఆదర్శంగా నిలవనుంది..

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 24 నంది పత్రిక:** యువతలోని సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి, ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "స్టార్టప్ కడప" ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ దేశానికే ఆదర్శంగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో కలిసి అధికారులతో సమావేశమై నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం వద్ద నూతనంగా నిర్మిస్తున్న "స్టార్టప్ కడప" నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్టప్" అనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఈ కేంద్రాన్ని రూపొందిస్తున్నామన్నారు. యువతలో కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, వాటిని వ్యాపార అవకాశాలుగా మలచేందుకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారం అందించడం కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు. స్టార్ట్ అప్ కడప నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు, ఉద్యానవన, సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో కడప నగర పాలక సంస్థ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, కాంట్రాక్టర్లు, ప్రాజెక్టు రూపకర్తలు, ఏడిపీ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ చెట్ల నరికివేత వెనుక ఎవరు?



**నంది పత్రిక ప్రతినిధి కడప ఆగష్టు 24 ఖాజీపేట:** రహదారి పక్కన ఏపుగా పెరిగిన జామాయిల్ చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు యథేచ్ఛగా నరికివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. సుమారు 50 అడుగుల ఎత్తు పెరిగిన చెట్లను భారీగా నరికివేసి, దుంగలను అక్కడే పడవేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఈ చెట్లను తొలగించలేదని తెలుస్తుండగా, అసలు ఇంత పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టోల్ రూట్ పరిధిలోని రహదారి పక్కనే ఈ చెట్లు ఉండటంతో టోల్ సిబ్బంది ప్రమేయం ఉందా? లేక వారి కనుసన్నల్లోనే చెట్ల నరికివేత జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై టోల్ రూట్ మేనేజర్‌ను వివరణ కోరగా, చెట్ల నరికివేత తమకు తెలియదని సమాధానం ఇవ్వడం మరిన్ని సందేహాలకు కారణమవుతోంది. తమ పరిధిలో రహదారి పక్కనే ఇంత పెద్ద సంఖ్యలో చెట్లు నరికివేయబడితే తెలియదని చెప్పడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికిన వారు ఎవరు? వారికి అనుమతి ఇచ్చిందెవరు? నరికిన కలపను ఎక్కడికి తరలించారు? టోల్ సిబ్బందికి నిజంగానే విషయం తెలియదా? అన్న అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా ఫిర్యాదులపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

### 147 ఫిర్యాదులు స్వీకరణ.. నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశం



**నంది పత్రిక ప్రతినిధి కడప ఆగష్టు 24** వైఎస్సార్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసు కున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 147 ఫిర్యాదులు సమర్పించారు.ప్రతి ఫిర్యాదును ఎస్పీ స్వయంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా నిష్పక్షపాతంగా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, చట్ట పరిధిలో పరిష్కరించగల ప్రతి ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా కల్పించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా పరిష్కరించాలని, బాధితుల సమస్యలను సానుభూతితో విని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ నూతన కమిటీ ఏర్పాటు

**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 24** ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సంస్థ రిజిస్ట్రేషన్ నంబర్ 205/2026గా నమోదైంది. అధ్యక్షులుగా షేక్ హాజీ గౌస్, ఉపాధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషా, జనరల్ సెక్రటరీగా సయ్యద్ ఇమామ్ భాష, జాయింట్ సెక్రటరీగా షేక్ ఆరిఫ్, ట్రెజరర్‌గా షేక్ సగిర్ అహ్మద్ ఎంపికయ్యారు.అడ్వైజర్లుగా షేక్ మొహమ్మద్ నాసిర్, షేక్ అల్లా బకాష్, ఎల్లాల అబుబకర్ సిద్దిక్ వ్యవహరించనున్నారు. ఈసీ మెంబర్లుగా షేక్ గౌస్ లాజం, షేక్ అబ్బాస్, షేక్ నాయక్, షేక్ ఇంతియాజుద్దీన్, షేక్ మొహమ్మద్ హుస్సేన్ కొనసాగనున్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఖాజీపేట ప్రాంతంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంస్థను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

సంప్రదించాల్సిన నంబర్: 9000879589



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని అధికారులు పటిష్టంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** పి జి ఆర్ ఎస్ సమావేశం అనంతరం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని అన్నారు. సర్" ప్రక్రియలో భాగంగా ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించి ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆగస్టు 29వ తేదీన నిర్వహించే సర్ ప్రత్యేక కార్యక్రమంలో ఓటర్ నమోదు, మార్పులు, వంటి అంశాలను తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పి.జి.ఆర్.ఎస్.లో "బుక్ ఎ కాల్" ద్వారా ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి మరింత చేరువ అవుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.)లో భాగంగా "బుక్ ఎ కాల్" సేవను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పి.జి.ఆర్.ఎస్. వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఫ్రీ ఆడిట్ సజావుగా సాగుతున్నదని అన్నారు. దరఖాస్తుల ఎండార్స్మెంట్ విషయంలో జిల్లా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. మండల, నియోజకవర్గాల వారీగా పి జి ఆర్ ఎస్ దరఖాస్తుల ప్రగతిని సమీక్షించారు. పి జి ఆర్ ఎస్ కు సంబంధించి వివిధ శాఖలలో పెండింగ్లో ఉన్న అన్ని దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి పూర్తి చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఏ విషయంపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. మండల అధికారులు ప్రతి సోమవారం పి జి ఆర్ ఎస్ కు అందుబాటులో ఉండాలని సూచించారు. నవ చేతన " కార్యక్రమం ద్వారా 0-6 సంవత్సరాల వయసు గల చిన్నారులకు సంభవించే దృష్టి, వినికిడి లోపాలను గుర్తించి వెంటనే చికిత్స అందించాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కార ప్రగతి మెరుగ్గా ఉన్నప్పటికీ మరింత అంకితభావంతో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తదుపరి సమావేశం నాటికి సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి పి ప్రభాకర్, డ్వామా పిడి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై దోసిరెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..



# పులివెందుల మున్సిపల్ వైసీపీ చైర్మన్ అభ్యర్థిగా యువనేత..!





**నంద్యాల, ఆగష్టు 24, ( నంది పత్రిక)** కుప్పం మున్సిపాల్టీలో వైసీపీ గెలుపు జెంగా ఎగురేసినట్టుగా, పులివెందులలో తామెందుకు పాగా వేయకూడదని మంత్రి నారా లోకేశ్ పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో పులివెందుల మున్సిపాల్టీలో ఎలాగైనా గెలవాలని టీడీపీ అధిష్టానం ఉంది. ఇదే సందర్భంలో వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పులివెందులే కాదు, కడప అంటేనే వైఎస్సార్ కుటుంబానికి కంచుకోట అనే పేరు వుంది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ ప్రాతినిథ్యం వహిస్తున్న పులివెందుల మున్సిపాల్టీలో ఎట్టి పరిస్థితుల్లోనూ టీడీపీకి స్థానం కల్పించకూడదని వైసీపీ అనుకుంటోంది. మున్సిపాల్టీకి ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరగడం మంచి పరిణామమని వైసీపీ భావిస్తోంది. పులివెందుల మున్సిపాల్టీ చైర్మన్ పదవి ఓసీలకు రిజర్వ్ అయితే వైసీపీ తరపున యువనేత చవ్వా దుష్యంత్‌రెడ్డి బరిలో వుంటారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ జగన్‌కు సమీప బంధువు కూడా అయిన దుష్యంత్‌రెడ్డికి కొన్ని నెలల క్రితం పులివెందుల బాధ్యతల్ని అప్పగించారు. దీంతో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో కలిసి ఆయన పులివెందుల నియోజకవర్గంలో కలియతిరుగుతున్నారు. పార్టీ శ్రేణులతో సన్నిహితంగా మెలుగుతూ, వాళ్ల ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారు. తన శక్తి మేరకు వారికి అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా దుష్యంత్‌రెడ్డిని నిలిపితే బాగుంటుందని వైఎస్ జగన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. వైసీపీ తరపున దుష్యంత్ బరిలో దిగితే, వైసీపీ నాయకులు, కార్యకర్తలంతా ఏకతాటిపైకి వచ్చి గెలుపు కోసం పని చేసే అవకాశం వుంటుంది. తద్వారా టీడీపీ ఎత్తును చిత్తు చేయొచ్చు. దుష్యంత్‌రెడ్డిని కాకుండా, మరెవర్నీ నిలబెట్టినా, వైసీపీకి రాజకీయంగా నష్టమే. ఎందుకంటే , దుష్యంత్‌రెడ్డికి క్లీన్ ఇమేజ్ వుంది. అది రాజకీయంగా వైసీపీకి లాభిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తే, రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి.

# ప్రజా వేదికలో వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి, గడువులోపు పరిష్కరించాలి





### ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, నాణ్యత, శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### పీజీఆర్ఎస్‌లో 155, రెవెన్యూ క్లినిక్‌లో 29 దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగష్టు 24, నంది పత్రిక** జిల్లాలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు అత్యంత బాధ్యతతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగవంతంగా, నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి పి. ప్రభాకర్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సి హెచ్ అప్పారావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై. దోసిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించి ముగింపు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యం, అలసత్వానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రత, వాస్తవ పరిస్థితులను తెలుసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఒకే సమస్యపై పదేపదే దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం అనంతరం సంబంధిత దరఖాస్తుదారుకు సమాచారం అందించడంతో పాటు సమస్య పూర్తిగా పరిష్కారమైందో లేదో కూడా ధృవీకరించాలని సూచించారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 155 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌లో 29 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తణుకు మండలం వేల్పూరు గ్రామం నుండి జక్కంశెట్టి వరలక్ష్మి, 65 సంవత్సరములు, బుదరాజు రాజు ,కావేరి అనువారు నా ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. ఇటీవల ఇల్లు ఖాళీ చేయమని అడుగుగా వారు నకిలీ పాత్రల పుట్టించి నాపై దౌర్జన్యం చేస్తూ భౌతిక దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. నాకు రక్షణ కల్పించి వారి పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.భీమవరం మండలం వెంప గ్రామం నుండి తాటిపాక సుజ్ఞానరాజు, తన స్థలమును చిక్కాల రత్నరాజు, యేసురత్నం అనువారు ఆక్రమించి ప్రహరీ గోడ కట్టియున్నారు. అడుగ తన పై దౌర్జన్యం చేస్తున్నారు అని. సర్వే చేసి సరిహద్దులు చూపాలని కోరారు. ఇరగవరం మండలం కావలిపురం గ్రామం నుండి సాధనాల వీర వెంకట దుర్గారావు, గ్రామంలో ఆర్ ఎస్ నెంబరు 257-3 లో తనాకు 97 సెంట్ల భూమి యున్నది అని. ప్రభుత్వం వారు చేసిన రీ సర్వే అనంతరం అడంగల్ నందు జాయింట్ ఎల్ పి ఎమ్ గా నమోదైనది పాస్ బుక్ యందు తన ఫోటో, పేరు తన తమ్ముడు సాధనాల సాయి ప్రసన్న ది ఉన్నది. సంవత్సరం కాలం నుండి సచివాలయం చుట్టూ తిరుగు తున్న ఎటువంటి ఫలితం లేదు ఎల్ పి ఎమ్ నెంబర్ కేటాయించి తన పేరుతో పాసు బుక్ ఇప్పించాలని కోరారు.పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామం నుండి కుప్ప వీర వెంకట నాగలక్ష్మి, విభిన్న ప్రతిభావంతు రాలు తన గృహానికి విద్యుత్ లైను వేయుటకు పక్క గృహము వారు అభ్యంతరం పెడుతున్నారని ఫిర్యాదు చేశారు .పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ,సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామం నుండి గుత్తుల ఆంజనేయులు, గ్రామంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ చెరువు మరియు కాలువ గట్టును ఆక్రమించుకుని మార్గమును నిర్మిస్తున్నారు. వారి పై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములు కాపాడాలని ఫిర్యాదులో కోరారు.

**వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సూచనలు:-** వయోవృద్ధులు, వికలాంగులు, నడవలేని వారు తమ మండల స్థాయిలోని అధికారులకు నేరుగా దరఖాస్తులు అందజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. వారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి

సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా అధికారులు వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, అర్జీదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేవనగర్ బీసీ బాలుర వసతిగృహం దుస్థితిపై ఎంపీ బైరెడ్డి శబరి, ఎన్ఎండి ఫయాజ్ పరిశీలన





**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం దేవనగర్‌లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహాన్ని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పరిశీలించారు.వసతిగృహ భవనం శిథిలావస్థకు చేరిన విషయాన్ని వార్డు ప్రజలు వారి దృష్టికి తీసుకురావడంతో, వారు వసతిగృహంలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. భవనం పైకప్పు స్లాబ్‌కు సంబంధించిన పెచ్చులు ఊడిపోవడంతో పాటు, లోపల ఉన్న ఇనుప కడ్డీలు తుప్పుపట్టి ప్రమాదకర స్థితిలో ఉన్నాయని గుర్తించారు. అలాగే భవనం గోడలకు పలు చోట్ల పగుళ్లు ఏర్పడి, విద్యార్థులకు ఇబ్బందికరంగా మరియు ఆందోళనకరంగా మారిన పరిస్థితిని పరిశీలించారు.వసతిగృహంలో విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తామని ఎంపీ బైరెడ్డి శబరి , ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. వసతిగృహాన్ని త్వరలో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టి, కొత్త పనులు ప్రారంభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కష్టపడి చదవాలి...

### మీ సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు, అధికారులకు తెలియజేయాలి... జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్.

**పాణ్యం, ఆగష్టు 24(నంది పత్రిక):-** పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట గ్రామం వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ సోమవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో జిల్లా ఎస్పీ గారు ఆత్మీయంగా ముచ్చటించి, వారి చదువు, విద్యా ప్రగతి, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కొంత సమయం గడిపిన జిల్లా ఎస్పీ వారి ఆశయాలు, భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారనే విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగిస్తూ, "జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యే ప్రధాన ఆయుధం. క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకుని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి" అని సూచించారు. విద్యార్థులు ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులు, వైఫల్యాలకు నిరుత్సాహపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన దిశలో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు మంచి నడవడి, క్రమశిక్షణ, సమయపాలన, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని ఎస్పీ చెప్పారు. ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు."మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవాలి. నేడు మీరు చేసే కృషి, రేపటి మీ విజయానికి పునాది అవుతుంది. విద్యార్థులు ఎలాంటి సందేహాలు లేదా సమస్యలు ఉన్నా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ రెడ్డి , కస్తూరిబా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మరణం అనంతరం మరొకరి జీవితంలో వెలుగులు నింపుదాం నేత్రదానం చేద్దాం.

### నేత్రదానం మరణానంతరం మరొకరికి చూపు

### ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** ప్రజల్లో నేత్రదానంపై అవగాహన కల్పించడం, మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా చూపులేని వారికి వెలుగును ప్రసాదించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాతీయ అంధత్వ నివారణ, దృష్టి లోప నివారణ కార్యక్రమం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టి లోప నివారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానం యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేత్రదానం ద్వారా మరణించిన వ్యక్తి కార్నియాను సేకరించి, అవసరమైన అర్హత కలిగిన చూపు లోపం ఉన్న వారికి కార్నియా మార్పిడి ద్వారా చూపును కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. నేత్రదాన సమయంలో ప్రజలకు ఉన్న అపోహలను నివృత్తి చేయవలసిన బాధ్యత వైద్యాధికారుల దేనిని అన్నారు. ఒక వ్యక్తి మరణించిన అనంతరం దానం చేసే నేత్రాలు ఇద్దరు చూపులేని వ్యక్తులకు చూపును అందించేందుకు ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల నేత్రదానం అనేది అత్యంత విలువైన మానవతా సేవగా భావించి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయ విషయాలపై అవగాహన కల్పించడం ఈ పక్షోత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేత్రదానం చేయదలచిన వారు ముందుగానే తమ కుటుంబ సభ్యులకు తమ అభిప్రాయాన్ని తెలియజేయడం ద్వారా మరణానంతరం నేత్రదానం సులభంగా జరిగేలా సహకరిస్తారని అన్నారు. కుటుంబ సభ్యుల సహకారం నేత్రదాన ప్రక్రియలో ఎంతో ముఖ్యమని అన్నారు. పక్షోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, విద్యాసంస్థలు, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నేత్రదానంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నేత్రదానం చేయడానికి అర్హతలు, అనుసరించాల్సిన విధానం, నేత్రదానం వల్ల కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు

. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేత్రదానంపై ప్రజల సందేహాలను నివృత్తి చేసి, ఎక్కువ మంది నేత్రదానానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. నేత్రదానం ఒక గొప్ప సామాజిక సేవ అని, మన మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగును నింపే అవకాశం మనకు ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా నేత్రదానం ప్రాముఖ్యతను వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి కిరణ్, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాను పరిశుభ్రత పారిశుద్ధ్యం పర్యావరణ పరిరక్షణలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు

# సమన్వయంతో కృషి చేస్తున్నామన్నా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహి స్తున్న స్వచ్ఛ ఆంధ్ర అవార్డు2026 కార్యక్రమానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ (ఎండి & యు డి) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ అన్ని శాఖల ప్రధాన అధికారులు, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు తో అమరావతి సచివాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఘనద్రవ వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, పునర్వినియోగం రీసైక్లింగ్, బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీ రు కనబరిచిన గ్రామ పంచాయతీలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు, పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛత కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించి అవార్డులు అందజేయడం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులకు వివరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ఎంపిక ప్రక్రియ, వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న పరిశీలనలు, నామినేషన్లు, పారిశుద్ధ్య ప్రమాణాలు, అవార్డుల ప్రదాన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. పశ్చిమగోదావరి జిల్లాను పరిశు భ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణలో ఆదర్శ జిల్లాగా తీర్చిది ద్దేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో కృషి చేస్తున్నామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాల యాలు, ఆసుప త్రులు, మార్కెట్లు తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత ప్రమాణా లను నిరంతరం పాటించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కోసం అర్హత సాధించే సంస్థలు, గ్రామాలు, పట్టణాలు, వ్యక్తులను గుర్తించి, వారు చేపట్టిన ఉత్తమ పారిశు ద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రదర్శించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్, సిపిఓ తదితరులు పాల్గొన్నారు.




## సానబోయిన సత్యనారాయణ కల నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయుడు



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** వాసవి పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం పర్యటనకు జూన్, 8వ తేదీన విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను వాసవి పెనుగొండ మండలం రామన్న పాలెం శివారు కామధేనువు లంకకు చెందిన వృద్ధుడు సానబోయిన సత్యనారాయణ కలిసిన సందర్భంలో తమ గ్రామంలోని సి సి రోడ్లు, డ్రైన్లు అధ్వానంగా ఉన్నాయని, వాటిని నిర్మించాలని కోరారు. అలాగే తనకు ఎటువంటి నివాసయోగ్యం లేనందున తనకు గృహము నిర్మించి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి గ్రామంలో సి సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనితోపాటు సానబోయిన సత్యనారాయణకు గృహం నిర్మాణం చేయుటకు హామీ ఇవ్వటం జరిగినది. ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలు అనుసరించి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల గ్రామంలో సి సి రోడ్లు, డ్రైన్ పనులు నిర్మించి ప్రారంభించడం జరిగిందని, సత్యనారాయణ గృహ నిర్మాణం పనులు సైతం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగినదని అన్నారు. అధికారులు గృహ నిర్మాణం పనులు శరవేగంగా చేస్తూ స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి చేశారని అన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసి సాన బోయిన సత్యనారాయణకు అప్పచెప్పడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

# మహిళల భద్రతకు మరో ముందడుగు తిరుపతిలో అధునాతన మహిళా పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం.





**ప్రారంభించిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత .**

**- మహిళల భద్రత, రక్షణకు ఎన్డీయే ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యత.**

**-2.70 కోట్ల వ్యయంతో 8,480 చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన మహిళా పోలీస్ స్టేషన్.**

**- బాధిత మహిళల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రం, చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్.**

**- చిన్నారులతో వచ్చే మహిళలకు ప్రత్యేక వసతులు.**

**- వారానికి రెండు రోజుల పాటు సైకియాట్రిస్ట్ సేవలు.**

**- మహిళా పోలీస్ సిబ్బందికి ఆధునిక విధి నిర్వహణ వసతులు.**

**- తిరుపతి జిల్లాలో మహిళలపై నేరాలు 94 నుంచి 58కి తగ్గుదల.**

**- కుటుంబ సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత.**

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక:** మహిళల భద్రత, రక్షణకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన అధునాతన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని లిరాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించిన అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మహిళల భద్రత, రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా బాధితులకు తక్షణ పోలీస్ సేవలు, న్యాయం అందించడంతో పాటు వారికి ధైర్యం, భరోసా కల్పించేలా మహిళా పోలీస్ స్టేషన్లను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఎటువంటి భయం, సంకోచం లేకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చుని, వారి సమస్యలను సున్నితంగా స్వీకరించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో కౌన్సెలింగ్ ద్వారా కుటుంబ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. సుమారు 2.70 కోట్ల వ్యయంతో 8,480 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ మోడల్ మహిళా పోలీస్ స్టేషన్‌ను నిర్మించారు. మహిళా బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించడంతో పాటు పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. కౌన్సెలింగ్ కేంద్రం.. కుటుంబ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి, కుటుంబ, దాంపత్య మరియు సామాజిక సమస్యలను వీలైనంత వరకు కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి వారానికి రెండు రోజుల పాటు సైకియాట్రిస్ట్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. మహిళా పోలీస్ స్టేషన్ కేవలం ఫిర్యాదులు స్వీకరించడం, కేసులు నమోదు చేయడం మాత్రమే కాకుండా కుటుంబాల్లో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పేందుకు కూడా దోహదపడేలా పనిచేయాలనే లక్ష్యంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఫిర్యాదుల కోసం మహిళలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో పాటు వచ్చే చిన్నారుల కోసం ప్రత్యేకంగా చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలతో వచ్చే మహిళలకు కూడా అవసరమైన ప్రత్యేక వసతులను కల్పించారు. అదేవిధంగా కుటుంబ సంబంధాలు, పెద్దలను గౌరవించడం, చిన్నారుల పెంపకం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే సమాచార బోర్డులను ఏర్పాటు చేశారు. మహిళలపై జరిగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేధింపులు మరియు ఇతర డిజిటల్ నేరాలపై వేగంగా స్పందించేందుకు 24/7 సైబర్ సహాయ కేంద్రంను అందుబాటులోకి తీసుకువచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మహిళలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. తిరుపతి జిల్లాలో మహిళలపై నమోదవుతున్న నేరాల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 94 నుంచి 58కి తగ్గడం గమనార్హమని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న నిరంతర చర్యలు, అవగాహన కార్యక్రమాలు, పటిష్టమైన పోలీసింగ్ దీనికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం భద్రతా భరోసా కల్పించేలా విజిబుల్, ఇన్విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖలో మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. రాష్ట్రంలోని పాత జిల్లాల్లో మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కూడా సొంత భవనాలతో మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని హోం శాఖ మంత్రి తెలిపారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్, భక్తుల రద్దీ మరియు పోలీస్ శాఖపై పెరుగుతున్న పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని తిరుపతికి పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉందని హోం శాఖ మంత్రి తెలిపారు. దీనివల్ల పోలీస్ సిబ్బందిపై పని ఒత్తిడిని తగ్గించడంతో పాటు శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళల భద్రతే లక్ష్యం.. రక్షణే మన బాధ్యత" అనే సంకల్పంతో మహిళలకు మరింత భద్రత, గౌరవం మరియు తక్షణ పోలీస్ సహాయం అందించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,, తెలిపారు. మహిళలు తమ సమస్యలను ఎటువంటి భయం లేదా సంకోచం లేకుండా పోలీసులను ఆశ్రయించి, అందుబాటులో ఉన్న పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసన సభ్యులు అరణి శ్రీనివాసులు, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, సత్యవేడు శాసన సభ్యులు ఆదిమూలం, శ్రీకాళహస్తి శాసన సభ్యులు , బొజ్జల సుధీర్ రెడ్డి, సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీ, కోడూరు శాసన సభ్యులు ఆరవ శ్రీధర్. అదనపు ఎస్పీలు శ్రీనివాసులు (పరిపాలన) రవిమనోహరచారి (శాంతిభద్రతలు) ఐ రామకృష్ణ (తిరుమల) శ్రీనివాస రావు శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్) వారు పాల్గొన్నారు.







## ఈనెల ఆగస్టు 29న నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** తాడేపల్లిగూడెం డిఆర్ జి మహిళ డిగ్రీ కాలేజ్ నందు ఆగస్టు 29 న నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం భీమవరం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరము లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే నరసాపురంలోని డి ఆర్ జి డిగ్రీ కళాశాల నందు ఈ నెల 29వ తారీఖున మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 15 ప్రముఖ కంపెనీలతో పాటు, మరికొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలలో మొత్తం 900 లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, 18 - 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని అన్నారు. కంపెనీల నియమ నిబంధనలకు అనుగుణంగ ఎంపిక చేస్తారని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ లింక్ నందు హ్ట్జాం://ఖుఅజూబఅఘువి.ఖజూ.స్రశీజ.అఅ రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్ల నందు 83670541197013896277 సంప్రదించవలసిందిగా తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ డిఆర్ఓ పి. ప్రభాకర్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్, వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కే సి అప్పారావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయానికి వర్మీ కంపోస్ట్ ఎంతో ఉపయోగకరం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక**డి పి ఆర్ సి గ్రామ పంచాయతీలలో తయారు చేసిన వర్మీ కంపోస్ట్ ను సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది .ఈ స్టాల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ సహజ పద్ధతిలో తయారయ్యే సేంద్రియ ఎరువు అని ఇది నేల సారాన్ని పెంచడంతోపాటు పంటల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. . రసాయన ఎరువులపై ఆధారపడటాని తగ్గించి భూసారాన్ని కాపాడేందుకు వర్మీ కంపోస్ట్ ను రైతులు వినియోగించాలని అన్నారు. వ్యవసాయ వ్యర్థాలు పశువుల ఎరువులు వంటి సహజ వనరులతో వర్మీ కంపోస్ట్ తయారు చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఎరువు లభిస్తుందని ఆమె అన్నారు. వర్మి కంపో స్ట్ ఎరువు జిల్లాలో ఏ గ్రామాలలో జరుగుతుంది సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్మి కంపోస్ట్ కేజీ ప్యాకింగ్ లో కాకుండా రైతులు కు వీలుగా ఉండేలా బల్క్ గా ప్యాకింగ్ లు తయారు చేయాలని అన్నారు. మరియు వర్మీ కంపోస్ట్ నాణ్యత గురించి రైతులు అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ఇక్కడ స్టాల్స్ ను పెట్టి ఎక్కువ మంది రైతులకు తెలిసేలా చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె .అనురాధ, ఫీల్డ్ టెక్నీషియన్ హెడ్ వార్డ్, రిసోర్స్ పర్సన్ లు కె.విశ్వనాథం సి హెచ్ సారథి, పాల్గొన్నారు.



# రూ 12 కోట్లతో 400 మందికి గొర్రెల కొనుగోలు ఋణ సౌకర్యం నమూనా చెక్కును అందజేత.






## బారులు తీరిన ప్రజలు స్వయంగా వారి చెంతకు వెళ్ళి అప్యాయంగా పలకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ...

**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రికా :** ముసునూరు మండలం ముసునూరు సోమవారం భారత ఉపరాష్ట్రపతి పర్యటన అనంతరం తిరిగి హెలిప్యాడుకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు బారులుతీరారు. స్వయంగా ముఖ్యమంత్రి వారి దగ్గరకు వెళ్ళి అప్యాయంగా పలుకరించారు. కృష్ణాజిల్లా డిసిసిబి బ్యాంకు సహకారంతో రూ 12 కోట్లతో 400 మందికి గొర్రెల కొనుగోలు ఋణ సౌకర్యం నమూనా చెక్కును లబ్ధిదారులకు ముఖ్యమంత్రి అందజేశారు. గొర్రెలు పెంపకం దారులు అభిమానంతో గొర్రెపిల్లను, నల్లటి కంబలిని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో నాలుగు మండలాలు 400 మంది గొర్రెల పెంపకందారులకు అభివృద్ధికి రూ 12 కోట్ల రుణ సౌకర్యం కల్పించిన, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, కృష్ణాజిల్లా డిసిసిబి చైర్మన్ నెట్టెం శ్రీరఘురామ్ లను ముఖ్యమంత్రి అభినందించారు. గొర్రెల పెంపకం ద్వారా కుటుంబాలు ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ఆర్థికంగా బలపడి సమాజంలో గౌరవంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, కృష్ణా జిల్లా డిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురామ్, జనరల్ మేనేజరు యన్.రంగబాబు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు...









# “డ్రగ్స్ వద్దు దేశం ముద్దు” నినాదంతో 9,000 కి.మీ సోలో బైక్ రైడ్.

### బైక్ రైడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 24: నంది పత్రిక** యువతను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడటంతో పాటు దేశభక్తి, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఇబ్రహీంపట్నంకు చెందిన యువకుడు పల్లపు శ్రీ వేద ఆదిత్య చేపట్టిన 9,000 కిలోమీటర్ల సోలో బైక్ రైడ్‌కు మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు సంఘీభావం తెలిపారు.డ్రగ్స్ వద్దు దేశం ముద్దు” అనే నినాదంతో చేపట్టిన ఈ బైక్ యాత్రను సోమవారం ఉదయం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికుడికి శుభాకాంక్షలు తెలిపారు.ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అయిన శ్రీ వేద ఆదిత్య ఇబ్రహీంపట్నం నుంచి లడఖ్, కాశ్మీర్, కన్యాకుమారి మీదుగా తిరిగి ఇబ్రహీంపట్నం చేరుకునేలా సుమారు 23 రోజుల పాటు 9,000 కిలోమీటర్ల సోలో బైక్ రైడ్ చేపట్టారు.యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచడం, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం, దేశభక్తి భావాన్ని పెంపొందించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ యువతలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం అభినందనీయమన్నారు. యువత శక్తిని సానుకూల దిశగా మళ్లించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ధరాఘాతంపై సమీక్షించని పాలకులు

పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్ధం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే పక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ఫ్రీ డయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిల్ల వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శు భాకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జివస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు

బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పులు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

# కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించాలి కర్నూల్ ప్రగతి సమితి అధ్యక్షులు శ్రీహర్ష

**కర్నూల్ సిటీ నందిపత్రిక**కర్నూలు జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతులకు పంటల బీమా మొత్తాన్ని చెల్లించడంతో పాటు, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డీపీర్ పనులను సరైన విధానంలో వేగవంతం చేయాలని అలాగే కర్నూలు ప్రాంత సమస్యలను పరిష్కరించేందుకు మరియు సుస్థిరమైన విధాన పరిష్కారాల కోసం కృషి చేస్తున్న కర్నూలు ప్రగతి సమితి (కేపీస్ ) తరఫున ఈ వినతిపత్రాన్ని సమర్పిస్తున్నాము.కర్నూలు జిల్లాలో వ్యవసాయ పరిస్థితులు తీవ్ర సంక్షోభంలో ఉన్న విషయాన్ని మీ దృష్టికి అత్యవసరంగా తీసుకువస్తున్నాము. ఎల్ నినో ప్రభావం కారణంగా జిల్లాలో వ్యవసాయం పూర్తిగా కాలానుగుణ వర్షాలపై ఆధారపడుతోంది. ఈ సంవత్సరం వర్షాభావం కారణంగా రైతులు స్వయంగా పొలాల్లో వేసిన విత్తనాలను మట్టిలో నుంచి తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రారంభ పంట నష్టంతో రైతు సమాజంపై తీవ్ర ఆర్థిక భారం పడింది.ఈ కరువు పరిస్థితుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం ప్రారంభించారు. 2020 నుంచి 2025 మధ్య కాలంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా జిల్లాలో సుమారు 220 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మా దృష్టికి వచ్చింది.ఈ పరిస్థితి తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, జాతీయ కరువు నిర్వహణ విధానం (నేషనల్ డ్రాట్ మానేజ్మెంట్ పాలసీ ) మార్గదర్శకాల ప్రకారం కర్నూలు జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించే అధికారిక అంచనా ప్రక్రియను ప్రారంభించాలని మీ కార్యాలయాన్ని మనవి చేస్తున్నాము.అలాగే, గత ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు రైతుల తరఫున పంటల బీమా మొత్తాన్ని చెల్లించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. అదే విధంగా, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం రైతుల తరఫున పంటల బీమా మొత్తాన్ని ముందుగా చెల్లించి, రైతులకు బీమా క్లెయిమ్ మొత్తం వచ్చిన తరువాత ఆ మొత్తాన్ని రైతుల నుంచి సర్దుబాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. గుండ్రేవుల ప్రాజెక్టు ఈ సమయానికి పూర్తయి ఉంటే, కర్నూలు మరియు రాయలసీమ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తాగునీటి అవసరాలను కూడా తీర్చడానికి ఎంతో సహాయపడేది. అందువల్ల, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డీపీర్ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మీ కార్యాలయం ద్వారా విజ్ఞప్తి చేయాలని మనవి చేస్తున్నాము.కర్నూలు జిల్లాలోని రైతుల జీవనోపాధిని కాపాడేందుకు మీ విలువైన సమయాన్ని కేటాయించినందుకు ధన్యవాదాలు. ఈ విషయంలో మీ నుంచి సానుకూలమైన పరిపాలనా చర్యలను ఆశిస్తున్నాం.



# భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కు సీతారాముల విగ్రహం, గవర్నర్ కు వీణను బహుకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 24 నంది పత్రిక** ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సోమవారం గోర్ పాప్ కార్నికా కార్యక్రమానికి వచ్చిన భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ సమేత జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీణను బహుకరించారు.




# క్రమశిక్షణ కమిటీకి కొండాసురేఖ వ్యవహారం

### ఇందులో ఎవ్వరు కూడా ఇక మాట్లాడొద్దు

### సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### రాజకీయ వ్యవహారాలపై ప్రజాపతినిధులతో రేవంత్ చర్చ

కాంగ్రెస్ పార్టీ నియమాలకు నేతలంతా కట్టుబడి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసుల అంశంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా సీఎం స్పందించారు. పార్టీలోని నేతల క్రమశిక్షణ వ్యవహారాల గురించి నేను చర్చించను. ఆ విషయాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది. అన్నీ పరిశీలించి కమిటీ చర్యలు తీసుకుంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో జరిగిన తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని.. ఇకపై ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని చెప్పారు. సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణను నిర్లక్ష్యం చేయొద్దని నేతలకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ నిధులను వెంటనే విడుదల చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణపై నిర్లక్ష్యం వహిస్తే ఎప్పటికీ ప్రాజెక్టులు పూర్తి కావన్నారు. భూసేకరణ, ఫారెస్టు క్లియరెన్సులకి సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ పెట్టండని ప్రతినిధులకు సూచించారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య,వేముల వీరేశం , ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,వీర్లపల్లి శంకర్ ,ప్రేమ్ సాగర్ రావు, నవీన్ యాదవ్, మట్టా రాగ మాయి, మందల సామేల్,వేద్మ బొజ్జు,కోరం కనకయ్య, లక్ష్మి కాంత రావు,రామ్ దాస్ నాయక్,కడియం శ్రీహరి,డాక్టర్ సంజయ్,బత్తుల లక్ష్మారెడ్డి,మనోహర్ రెడ్డి,తెల్లం వెంకట్ రావు , నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, యశస్విని రెడ్డి, ఎంపీ లు కడియం కావ్య, రఘు వీర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.



# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలి . డి హెచ్ పి యస్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపుమేరకు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు.రామచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నిర్మాణం బాధ్యులు



ఎస్ .మునియప్ప జిల్లా గౌరవ అధ్యక్షులు ఆర్. గురుదాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మహేష్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎస్సీల పట్ల కపట ప్రేమ చూపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరముల నుంచి ఎన్ ఎస్ ఎఫ్ డి సి ల నిధులను విడుదల చేయకపోగా వారి అభివృద్ధిని కుంటూపడే విధంగా చేస్తా ఉన్నారని వారన్నారు. ఎస్సీ జనాభా నిష్పత్తి అనుగుణంగా నిధులను కేటాయించి ఆ నిధులు ఎస్సీ ప్రజల సంక్షేమానికి వినియోగించాలని దాని లక్షమని వారన్నారు. ఇది సంక్షేమ పథకమే కాదు ఎస్సీ కులాల ప్రజల ఆర్థిక. సామాజిక. విద్యా రంగాల్లో సమాన అవకాశాలు పొందేలా చేసి వారి సమగ్ర అభివృద్ధికి సాధించేందుకు రూపొందించిన ఊహమన్నారు. షెడ్యూలు కులాల పేదరికం ని తగ్గించి జీవనోపాధి అవకాశాలు పెంచి స్వయం ఉపాధి నైపుణ్య అభివృద్ధి ప్రోత్సహించడం భూమి. గృహం.త్రాగునీరు .రహదారుల లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం సామాజిక .అసమానతలు. వివక్షతను తగ్గించి .సమాన అవకాశాలు పొందేలా చేసి వారి సమగ్ర అభివృద్ధి ప్రధాన ఉద్దేశం అన్నారు. గత 12 సంవత్సరాలుగా నిధులు విడుదల ఖర్చు బాగా తగ్గిపోయింది అన్నారు, విడుదలైన నిధులు కూడా జనరల్ స్కీములైన తల్లికి వందనం పెన్షన్ లాంటి వాటికి మళ్ళించడం వల్ల వీరి అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గతంలో భూమి కొనుగోలు .ట్రాక్టర్లు.బస్సులు చిన్న పరిశ్రమలు స్థాపన కోసం నిధులు విడుదల అయ్యేవి అయితే అవి ఇప్పుడు పూర్తిగా బంద్ చేశారని గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ కి ఒక్క రూపాయి కూడా విడుదల కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే దళితులు గతంలో తీసుకున్న బస్సులు కారులో చిన్న పరిశ్రమలకు సుమారు 900 కోట్ల రూపాయలు సబ్సిడీ విడుదల చేయాల్సి ఉందని వారు అన్నారు. ఇంటికో పారిశ్రామిక వేతను తయారు చేయటం అటు ఉంచి ఇంటికో బికారిని తయారు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం దళితులను ఎంత అన్యాయం చేస్తుందో ఈ వివరాలను బట్టి మనకు స్పష్టంగా అర్థం అవుతుంది అని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2026 -27 బడ్జెట్లో 3 లక్షల 32 వేల 25 కోట్ల రూపాయలను బడ్జెట్లో చెప్పడం జరిగిందని అందులో ఎస్సీల ప్లాన్ బడ్జెట్ ఒక్క లక్ష యాభై ఆరువేల కోట్ల రూపాయలు అన్నారు. ఎస్సీలకు వాటా 25 వేల కోట్లు ఎస్టీల వాటా 8,000 కోట్ల రూపాయలు అందులో ఎస్సీలకు విడుదల చేసింది 644 కోట్లు అని వారన్నారు. అందులో టార్గెట్ స్కీంకు 8000 కోట్లు నాన్ టార్గెట్ స్కీంకు 12,000 కోట్లు కేటాయించారు అన్నారు. నాన్ టార్గెట్ స్కీంలంటే తల్లికి వందనం పెన్షన్లు జనరల్ అభివృద్ధి పనులు మొత్తం 17 వేల కోట్లు జనరల్ అభివృద్ధి స్కీములకు బదిలాయించారని కేవలం 8 వేల కోట్లు మాత్రమే దళితుల గురించి ఖర్చు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దళితులకు రావాల్సిన వాటాని కేటాయించి వారి అభివృద్ధికి తోడ్ప డాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో దళిత ప్రజా సంఘాల్ని కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కూడా ఈ సంద ర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బీసన్న కోశాధికారి సి. కుమార్ జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి .నాగరాజు సహా య కార్యదర్శులు అశోక్ .రామంజి. శైలజ. మాణిక్యం జిల్లా నాయకులు సులోచనమ్మ .రంగన్న .రంగప్ప .సుధాకర్. రమేష్.బాలచంద్రుడు. అఖిల్ .కళాకార్మహేష్ పాల్గొన్నారు.

# నగర స్వచ్ఛతకు ప్రవేశ రహదారులే ప్రామాణికం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**ఆదేశాల అమలులో అలసత్వం సహించను**

**వాహనాల్లో పూర్తి సామర్థ్యంతో చెత్త తరలించాలి**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోకి ప్రవేశించే ప్రధాన రహదారులు పరిశుభ్రంగా, సుందరంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని, అవే నగర స్వచ్ఛతకు ప్రామాణికంగా నిలుస్తాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం ఆయన నగర పరిధిలోని



ఎన్‌హెచ్-44 సర్వీస్ రహదారులపై పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.బాలాజీనగర్ వద్ద పర్యటిస్తున్న కమిషనర్‌ను 16వ శానిటేషన్ డివిజన్ కార్యదర్శులు కలిసి, డ్రైవర్లు, లోడర్లు ఒక పూట మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, వాహనాల్లో పూర్తి స్థాయిలో చెత్తను తరలించడం లేదని, ఎంతచెప్పినా వినడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఎంహెచ్‌ఓ, శానిటేషన్ సూపర్‌వైజర్ మస్టర్‌కు వెళ్లి సిబ్బందితో మాట్లాడాలని, ఆదేశాలను పాటించని వారిపై కఠినమైన చర్యలకు సిఫారసు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది తమకు కేటాయించిన విధులను పూర్తి స్థాయిలో నిర్వహించాలని, చెత్త వాహనాలను పూర్తి సామర్థ్యంతో నింపుకుని డంప్‌యార్డుకు వెళ్లాలని సూచించారు. ఆదేశాల అమలులో, విధుల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.అదేవిధంగా బళ్లారి చౌరస్తాలోని ఆంజనేయ స్వామి ఆలయం వెనుక నూతన రహదారిని పరిశీలించారు. సెట్కూర్ కార్యాలయం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, ఏంజెల్ ప్రణిత, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

**ప్రజలకు నగరపాలక సేవలు సులభంగా అందాలి**

**నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు**

**ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 17 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, డిసిపి శబ్నం శాస్త్రీ, ఏసిపి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్, మంజూర్ బాష, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పాల్గొన్నారు.




# తెలంగాణ పారిశ్రామిక పునరుజ్జీవనానికి పది సూత్రాల కార్యాచరణ ప్రణాళిక

తెలంగాణ పారిశ్రామిక వారసత్వాన్ని పునరుజ్జీవింపజేయడం కోసం ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు కలిసి పనిచేసే సమగ్ర కార్యాచరణ అవసరం. అందుకోసం ఈ క్రింది పది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

1. తెలంగాణ ఇండస్ట్రియల్ రివైవల్ అథారిటీ ఏర్పాటు
మూతపడిన, అనారోగ్య పరిశ్రమల పునరుద్ధరణకు ప్రత్యేక చట్టంతో స్వతంత్ర అథారిటీ ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని కల్పించాలి.

2. రాష్ట్రవ్యాప్త పారిశ్రామిక ఆస్తుల డిజిటల్ మ్యాపింగ్
మూతపడిన ప్రతి పరిశ్రమకు సంబంధించిన భూమి, భవనాలు, యంత్రాలు, విద్యుత్, నీటి వసతులు, రైల్వే అనుసంధానం, పర్యావరణ పరిస్థితి, న్యాయపరమైన వివాదాలు వంటి వివరాలతో డిజిటల్ రిజిస్టర్ రూపొందించాలి.

3. బ్రౌన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ పాలసీ
కొత్త భూములను సేకరించకుండా, ఇప్పటికే ఉన్న పారిశ్రామిక ప్రాంగణాలను ఆధునిక తయారీ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక విధానం రూపొందించాలి.

4. ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యం (PPP)
దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పారదర్శక టెండర్ విధానంలో పునరాభివృద్ధి చేపట్టాలి.

5. భవిష్యత్ పరిశ్రమలకు ప్రాధాన్యం
ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, సెమీకండక్టర్లు, మెడికల్ డివైసులు, డ్రోన్ టెక్నాలజీ, రక్షణ తయారీ, గ్రీన్ హైడ్రోజన్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

6. మాజీ కార్మికుల పునరావాసం
రీ-స్కిల్లింగ్, స్వయం ఉపాధి, స్టార్టప్ మద్దతు, కొత్త పరిశ్రమల్లో ప్రాధాన్య నియామకాలకు ప్రత్యేక విధానం రూపొందించాలి.

7. ఎంఎస్ఎంఈ క్లస్టర్ల అభివృద్ధి
మూతపడిన పెద్ద పరిశ్రమల చుట్టూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల క్లస్టర్లు ఏర్పాటు చేసి స్థానిక ఉపాధిని పెంచాలి.

8. పరిశోధన--పరిశ్రమ అనుసంధానం
ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీ, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలలతో కలిసి ఇన్నోవేషన్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

9. పారిశ్రామిక వారసత్వ సంరక్షణ
హైదరాబాద్ ఆల్విన్, ఐడీపీఎల్, ప్రాగా టూల్స్ వంటి సంస్థల చారిత్రక ప్రాంగణాల్లో పారిశ్రామిక మ్యూజియంలు, సాంకేతిక శిక్షణా కేంద్రాలు, స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

10. పారదర్శక పర్యవేక్షణ
ప్రతి ఆరు నెలలకు ఒకసారి పురోగతి నివేదిక విడుదల చేసి, ప్రజల ముందుకు తీసుకురావాలి. పెట్టుబడులు, ఉపాధి, ఉత్పత్తి, ఎగుమతులపై స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించాలి.

### -తెలంగాణలో పునరుజ్జీవనానికి అనువైన కొన్ని ప్రధాన పరిశ్రమలు

- హైదరాబాద్ ఆల్విన్ -- ఇంజినీరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్రెసిషన్ తయారీ కేంద్రంగా.
- ఐడీపీఎల్ -- బయోఫార్మా, మెడికల్ డివైసులు, ఔషధ పరిశోధన కేంద్రంగా.
- నిజాం షుగర్స్ -- బయోఎథనాల్, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా.
- ప్రాగా టూల్స్ -- ఆధునిక మెషిన్ టూల్స్, రక్షణ, ఏరోస్పేస్ తయారీ కేంద్రంగా.
- సిర్పూర్ పేపర్ మిల్స్ -- పర్యావరణహిత కాగితం, ప్యాకేజింగ్ పరిశ్రమలకు కేంద్రంగా.
- ఆజంజాహీ మిల్స్ -- టెక్స్‌టైల్ డిజైన్, టెక్నికల్ టెక్స్‌టైల్స్, గార్మెంట్ క్లస్టర్‌గా.
- హిందుస్థాన్ కేబుల్స్ -- ఆప్టికల్ ఫైబర్, కమ్యూనికేషన్ కేబుల్ తయారీ కేంద్రంగా.

### -ప్రపంచం నుంచి తెలంగాణ నేర్చుకోవాల్సిన పాఠాలు

- జర్మనీ -- పాత బొగ్గు గనులను పారిశ్రామిక వారసత్వ, పర్యాటక కేంద్రాలుగా మార్చి వేలాది




ఉద్యోగాలు సృష్టించింది.
- బ్రిటన్ -- లండన్ డాక్‌లాండ్స్‌ను ప్రపంచ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసింది.
- జపాన్ -- మూతపడిన తయారీ కేంద్రాలను పరిశోధన, ఆవిష్కరణ హబ్‌లుగా మలిచింది.
- దక్షిణ కొరియా -- పాత పరిశ్రమలను హైటెక్ తయారీ పార్కులుగా మార్చి ప్రపంచ పోటీతత్వాన్ని పెంచుకుంది.

ఇదే సరైన సమయం తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో తదుపరి సంస్కరణ పారిశ్రామిక పునరుజ్జీవనం కావాలి. కొత్త పరిశ్రమలను ఆహ్వానించడం ఎంత ముఖ్యమో, ఇప్పటికే ప్రజల ధనంతో నిర్మించిన పారిశ్రామిక ఆస్తులకు కొత్త జీవం పోయడం అంతకంటే ముఖ్యమైనది. ఇది కేవలం ఆర్థిక సంస్కరణ కాదు; చరిత్రకు గౌరవం, కార్మికులకు న్యాయం, యువతకు ఉపాధి, రాష్ట్రానికి సుస్థిర పారిశ్రామిక భవిష్యత్తు కల్పించే సమగ్ర అభివృద్ధి దిశ.

మూసివేసిన కర్మాగారాల గేట్లు తిరిగి తెరుచుకున్న రోజే తెలంగాణ పారిశ్రామిక స్వావలంబనకు కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది. నిన్నటి వారసత్వం రేపటి అభివృద్ధికి పునాదిగా మారినప్పుడు మాత్రమే ‘ ప్రజా పాలనలో సుస్థిర తెలంగాణ’ సంకల్పం సంపూర్ణంగా సాకారమవుతుంది.

**ప్రభుదాస్ గండమల్ల**
**పాలసీ పరిశోధకుడు, పట్టణాభివృద్ధి నిపుణుడు, ధర్మఘంట - బ్యూరో చీఫ్**
**హైదరాబాద్**

# చదువు, శిక్షణ, ఉపాధికి దూరంగా ఉన్నయువత తెలంగాణ లోనే అధికం?



**-విద్య,నైపుణ్యాలు,ఉపాధి మధ్య అంతరం సవాలు?**
**-ఉద్యోగ అవకాశాలపై పెరుగుతున్న అసంతృప్తి?**
**-2023, -24 గణాంకాల ప్రకారం పట్టణాల్లో తీవ్రం?**
**-యువతలో14 శాతం నీట్? నాట్ ఇన్ ఎడ్యుకేషన్?**
**-పట్టణ ప్రాంతాల్లో 30.7 శాతం నిరుద్యోగిత?**
**-జిల్లాల వారీగా స్కిల్ టూ జాబ్ మ్యాప్అత్యవసరం?**
**-నీతి ఆయోగ్ సూచిస్తున్న పరిష్కారం ఇదే దిశలో?**

చదువు, శిక్షణ, ఉపాధికి దూరంగా ఉన్న నవయువత తెలంగాణ లోనే అధికం జాతీయ సగటు కంటే రాష్ట్రంలోనే ఎక్కువ 15-29 ఏళ్ల వయసు వారిలో 16.6 శాతం నిరుద్యోగిత పట్టణాల్లో మరింత అధికం సర్టిఫికెట్ల నుంచి ఉద్యోగ నైపుణ్యాల వైపు దృష్టి సారించాలి నీతి అయోగ్ రీ ఇమాజినింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్-2047 నివేదికలో వెల్లడి ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా ఐటీ, సేవలు, తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉద్యోగాల స్వరూపం వేగంగా మారుతున్న నేపథ్యంలో సంప్రదాయ డిగ్రీలతో పాటు ప్రాక్టికల్ స్కిల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వా ల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడింది. అధిక వృద్ధి సాధించే రంగాల డిమాండ్‌కు అనుగు ణంగా డిమాండ్ ఆధారిత శిక్షణ, పరిశ్రమల భాగస్వా మ్యాన్ని సూచించింది. ఈ నివేదిక ప్రకారం ప్రధానంగా రాష్ట్రంలో యువతకు విద్య, నైపుణ్యాలు, ఉపాధి మధ్య అంతరం పెద్ద సవాలుగా మారుతోంది. 15 నుంచి -29 ఏళ్ల వయసు యువతలో రాష్ట్ర నిరుద్యోగిత రేటు 16.6 శాతంగా నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండగా, అక్కడ యువ నిరుద్యోగిత 20.9 శాతంకు చేరింది. ముఖ్యంగా పట్టణ యువతుల్లో నిరుద్యోగిత 30.7 శాతంగా ఉండటం రాష్ట్రంలో యువత ఉపాధి పరిస్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

### -2023 -24 గణాంకాల ప్రకారం పట్టణాల్లో తీవ్రం?

2023, -24 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి -29 ఏళ్ల యువత నిరుద్యోగిత 13.8 శాతం కాగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 20.9 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ యువతలో నిరుద్యోగిత గణనీయంగా ఎక్కువగా ఉంది. లింగాల వారీగా చూస్తే కూడా స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోంది. గ్రామీణ యువ పురుషుల్లో నిరుద్యోగిత 12 శాతం కాగా, గ్రామీణ యువతుల్లో 17.2 శాతంగా ఉంది. పట్టణ ప్రాంతా ల్లో యువ పురుషుల నిరుద్యోగిత 16.7 శాతం ఉండగా, యువతుల్లో ఏకంగా 30.7 శాతంగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా 15 -నుంచి 29 ఏళ్ల యువ పురుషుల నిరుద్యోగిత 13.9 శాతం కాగా, యువతుల నిరుద్యోగిత 22.1 శాతంగా ఉంది. మొత్తంగా రాష్ట్ర యువ నిరుద్యోగిత 16.6 శాతంగా నమోదైంది. రాష్ట్రంలో యువత ఉపాధి పరిస్థితిలో అత్యంత కీలకమైన అంశం మహిళా నిరుద్యోగిత.

### -పట్టణ ప్రాంతాల్లో 30.7 శాతం నిరుద్యోగిత?

రాష్ట్రవ్యాప్తంగా 15 నుంచి -29 ఏళ్ల యువతుల్లో నిరుద్యోగిత 22.1 శాతగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 30.7 శాతానికి చేరింది. అంటే పట్టణ యువతుల్లో దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి కనివి స్తోంది. అయితే యువతుల ఉద్యోగ మార్కెట్ భాగస్వా మ్యంపై మరో సానుకూల అంశం కూడా నివేదికలో కనిపిస్తోంది. రాష్ట్రంలో 15- నుంచి 29 ఏళ్ల యువతుల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్(ఆర్ ఎఫ్‌పిఆర్)2017, -18లో 23.4 శాతం ఉండగా, 2023, -24 నాటికి 32.1 శాతానికి పెరిగింది. అయితే, మరింత మంది యువతులు ఉద్యోగ మార్కెట్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

### -యువతలో14 శాతం నీట్? నాట్ ఇన్ ఎడ్యుకేషన్?

22 ఏళ్ల యువతలో 14 శాతం నీట్ రాష్ట్రంలో నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్ (నీట్) (నిరుద్యోగితతో పాటు విద్య, ఉపాధి లేదా శిక్షణ) లేని యువత పరిస్థితి కూడా రాష్ట్రంలో మరో సవాలుగా ఉంది. ఇందులో కూడా లింగ వ్యత్యాసం భారీగా ఉంది. 22 ఏళ్ల యువతుల్లో 29 శాతం మంది నీట్ గా ఉండగా, యువకుల్లో ఈ వాటా కేవలం రెండు శాతంగా నమోదైంది. యువతుల్లో నీట్ గా ఉండటానికి ప్రధాన కారణాల్లో ఇంటి పనులు, పిల్లల సంరక్షణ బాధ్యతలు కీలకంగా ఉందని తెలుస్తోంది. మరోవైపు నీట్ గా ఉన్న యువకుల్లో 33 శాతం మంది పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలో యువత ఉపాధి సమస్యను కేవలం ఉద్యోగాల సంఖ్యతోనే అంచనా వేయలేమని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. చదువు పూర్తయిన తర్వాత యువత ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశించే సమయంలో నైపుణ్యాల అంతరం, తగిన అవకాశాల కొరత వంటి అంశాలు ప్రభావం చూపుతు న్నాయి. ఉద్యోగం లభించినా అది యువత విద్యార్హతలకు సరిపోతుందా? స్థిరమైన ఆదాయం లభిస్తుందా? ఉద్యోగ భద్రత ఉందా? ఎదుగుదలకు అవకాశా లున్నాయా? అనే అంశాలు కూడా కీలకంగా మారుతున్నాయి. సర్టిఫికెట్ల నుంచి ఉద్యోగ నైపుణ్యాల వైపు దృష్టి సారించాలి

### -నీతి ఆయోగ్ సూచిస్తున్న పరిష్కారం ఇదే దిశలో?

నీతి ఆయోగ్ సూచిస్తున్న పరిష్కారం కూడా ఇదే దిశలో ఉంది. కేవలం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వడం కాకుండా ఉద్యోగ ఫలితాలతో అనుసం ధానమైన శిక్షణ, అప్రెంటి స్‌షిప్‌లు, పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యాభివృద్ధి, స్థానిక పరిశ్రమల అవసరా లకు అనుగుణమైన శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు, రీ స్కిల్లింగ్‌పై దృష్టి పెట్టాలని నివేదిక సూచిస్తోంది. హైదరాబాద్‌ను మాత్రమే ఉద్యోగాల కేంద్రంగా చూడకుండా వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామా బాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి ద్వితీయ శ్రేణి నగరాలు, జిల్లా కేంద్రాల్లో స్థానిక పరిశ్రమలు-నైపుణ్య కేంద్రాలు-విద్యాసంస్థల మధ్య ప్రత్యక్ష అనుసంధానం పెంచాల్సిన అవశ్యక తను నివేదిక చెపుతోంది. అగ్రికల్చర్-ఫుడ్ ప్రాసెసి ంగ్, ఫార్మా, మెడికల్ సర్వీసులు, ఎలక్ట్రానిక్స్, రిన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్, నిర్మాణ రంగం, టూరిజం, డిజిటల్ సర్వీసులు, ఏఐ ఆధారిత కొత్త ఉద్యోగాలు వంటి రంగాలకు అనుగు ణంగా జిల్లాల వారీగా స్కిల్ టూ జాబ్ మ్యాప్ రూపొం దించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోంది. ప్రత్యేకంగా మహిళల కోసం ఉద్యోగ ప్రదేశానికి రవాణా, చైల్డ్‌కేర్, ఫ్లెక్సిబుల్ వర్క్, ఇంటి ఆధారిత డిజిటల్ ఉపాధి వంటి మౌలిక సదుపాయాలను పెంచితే పట్టణ మహిళా నిరుద్యోగితను తగ్గించే అవకాశం ఉంటుందని నివేదిక సూచిస్తోంది. యువతే బలం అవకాశాలే కీలకం యువతకు డిగ్రీ ఇవ్వడం మాత్రమే కాదు, డిగ్రీ నుంచి నైపుణ్యానికి, నైపుణ్యం నుంచి ఉద్యోగానికి, ఉద్యోగం నుంచి స్థిరమైన ఆదాయానికి వెళ్లే మార్గాన్ని నిర్మించడమే రాష్ట్రం ముందున్న అసలు పరీక్ష. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ఈ మార్గాన్ని జాతీయ స్థాయిలో నిర్మించాల్సి ఉంటే, రాష్ట్రంలో అది మరింత అత్యవసరం. ఎందుకంటే యువతలో ఉద్యోగ అవకాశాలపై పెరుగుతున్న అసంతృప్తి ఆర్థిక సమస్య మాత్రమే కాదు కాలక్రమంలో అది సామాజిక, రాజకీయ సమస్యగా కూడా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం నమోదవుతున్న 16.6 శాతం యువ నిరుద్యోగిత, 20.9 శాతం పట్టణ యువ నిరుద్యోగిత, 30.7 శాతం పట్టణ యువతుల నిరుద్యోగిత వంటి గణాంకాలు ఈ దిశగా మరింత సమగ్ర చర్యల అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com